


నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

ఆదివారం 26 నవంబర్ 2023 : పేజీలు 12

## సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే

**-దివ్యంగుల పాలిట దివ్య వరం : ఆలింకో**

**-కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి ఏ. నారాయణ స్వామి**

**-జిల్లా వ్యాప్తంగా 6,509 దివ్యంగులకు రూ.5.85 కోట్ల విలువచేసే 9,743 రకాల సహాయ ఉపకరణాల మంజూరు**

**-కడప నియోజకవర్గానికి సంబంధించి 1,410 మంది లబ్ధిదారులకు పంపిణీ**

**కడప, మేజర్‌న్యూస్:** సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే అని గుర్తించిన భారత ప్రభుత్వం.. దివ్యంగుల అభివృద్ధి, పునరావాస సేవలతో పాటు.. సాధికారత కోసం పాటుపడుతోందని.. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి ఏ. నారాయణ స్వామి పేర్కొన్నారు.శనివారం "సామాజిక్ అధికారిత షివిర్" కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా 20 క్యాంపుల ద్వారా ఎడిఐపి ప్రత్యేక పథకం ద్వారా.. అలింకో సంస్థ సౌజన్యంతో నాణ్యమైన ఉపకరణాల పంపిణీ చేసే కార్యక్రమానికి వైఎస్ఆర్ జిల్లా కేంద్రంలోని జెడ్పి సభాభవన్ లో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి ఏ. నారాయణ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రితో పాటు.. గౌరవ అతిథులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాషా, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, లోక్ సభ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆలింకో డిప్యూటీ జీఎం సంజయ్ సింగ్, కడప ఆర్డీవో మధుసూదన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర సామాజికన్యాయం, సాధికారత శాఖామంత్రి

మిగతా 2లో

## యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-ఓటర్ నమోదు కొరకు వచ్చిన అన్ని ఫామ్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలి**

**- కలెక్టర్ గిరీష పిఎస్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఓటర్ జాబితా సవరణపై ఆర్డీవోలు, తహసిల్దార్‌లు, బిఎల్ వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ18-19 వయసు ఉన్న యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి తగువిధంగా అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గాల వారీగా జిల్లాలో అర్హులైన ఓటర్లు వందశాతం నమోదు కావాలని ఇందుకు మండలాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒకరిని ఓటర్ గా ఎన్రోల్ చేయించాలన్నారు. తహసీల్దారులు, బిఎల్వోలు ఓటు హక్కు గురించి, ఓటు యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 ల పెండిన్సిలు, అన్ ప్రాసెస్డ్ అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు వచ్చిన అప్లికేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కారం చేయాలన్నారు. జంక్ క్యారెక్టర్స్, 10కి పైన ఎలక్టోరల్స్ ఉన్నవాటికి సంబంధించి వెంటనే పరిష్కరించాలాన్నారు. రాజకీయ పార్టీల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. క్లెయిమ్స్ డిస్పోజల్ చేసేటప్పుడు నాణ్యతగా చేయాలన్నారు. క్లెయిమ్స్ డిస్పోజల్ లో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని, రాజకీయ పార్టీల ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి రాజీ ఉండరాదన్నారు.రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు.జిల్లాలో డుప్లికెట్ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, వంటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల నిర్వహణ అధికారులు ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్ గా తీసుకొని పనిచేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డి ఆర్ వో సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**- పేదలకు భూ పట్టాల పంపిణీలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** పేదల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే సీఎం జగన్ ధ్యేయమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారిపల్లె గ్రామ సచివాలయ భవన సముదాయంలో జరిగిన సంబేపల్లె మండలంలోని అసైన్ మెంట్ భూములు, ఇనాం భూములు, 2003కి ముందు డీకేటీ భూములు పట్టాల పంపిణీలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మాజీ జెడ్ పిటిసి గౌర్ల ఉపేంద్రా రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,గౌర్ల రమేష్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ అలివేలమ్మ, నాగరాజు యాదవ్, ఎంపిటిసి రాజ కుమారి, రఘు, వసంత శ్రీనివాసులు రెడ్డి తదితరులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలకు భూ హక్కు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేస్తోందన్నారు.సంబేపల్లె మండలంలో కొత్త డికెటి భూముల పట్టాలు పొందుతున్న లబ్ధిదారులు 277 మందికి 170.91 ఎకరాలు, ఇనాం భూముల పట్టాలు 534 మందికి492.92 ఎకరాలు, 2003కి ముందు డీకేటీ భూములు పట్టాలు 5902 మందికి 7315.3 ఎకరాల భూములు మొత్తం కలిపి6713 మంది లబ్దిదారులకు 7979.13 ఎకరాల భూములును పట్టాలుగా ఇవ్వడం జరుగుతోందన్నారు.నారాయణరెడ్డిపల్లె లే ఔట్ నిర్మాణానికి సహకరించిన రైతులకు పాదాభివందనాలు పట్టణ పేదల కోసం నిర్మిస్తున్న నారాయణరెడ్డిపల్లె లే ఔట్ నిర్మాణానికి సహకరించిన రైతులకు శ్రీకాంత్ రెడ్డి పాదాభివందనాలు తెలిపారు.6 వేల మందికి సరిపడే 200 ఎకరాల భూములును రైతులునుండి సేకరించడం జరిగిందన్నారు. అనుభవించుకుంటూ భూమి కోల్పోయిన రైతులకు ఎకరాకు 20 సెంట్లు భూమి చొప్పున 150 మంది రైతులుకు

మిగతా 2లో

## టిడిపితోనే ముస్లింల అభివృద్ధి

**- చంద్రబాబు నాయుడు గొప్ప లౌకికవాది**

**- వైకాపా పాలనలో ముస్లింలపై పెరిగిన అరాచకాలు, దౌర్జన్యాలు**

**- వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీని చిత్తుగా ఓడిద్దాం**

**- ముస్లిం మైనార్టీ సదస్సులో నాయకుల తీర్మానం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, ముస్లిం మైనార్టీ ఓట్లతో గద్దెనెక్కిన ద్రోహం చేసిన వైకాపా ప్రభుత్వాన్ని వచ్చే శాసనసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,

మిగతా 2లో



## పంచాక్షేత్రదర్శిననికి స్పెషల్ బస్సు సర్వీసులు

### -డిపో మేనేజర్ గోవర్ధన్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల డిపో నుండి కార్తీకమాసం సందర్భంగా భక్తుల కోసం పంచాక్షేత్రదర్శిని స్పెషల్ బస్సును 3 సోమవారాలు నడుపుతున్నామని డిపో మేనేజర్ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ ఈ స్పెషల్ ఎక్స్ప్రెస్ బస్సు పులివెందులలో ఉదయం 05:00 గంటలకు బయలుదేరి యాగంటి, నందవరం, మహనంది, రామేశ్వరం (ప్రొద్దుటూరు) కన్యతీర్థం చూసుకొని తిరిగి రాత్రి 8:00 గంటలకు పులివెందుల చేరును. ఆన్లైన్ నందు రిజర్వేషన్ చేసుకోవచ్చు సర్వీస్ నంబర్:50999 పెద్దలకు చార్జీ-550/ - రూపాయలు, పిల్లలకు చార్జీ:-300/ం రూపాయలు, ఈ స్పెషల్ బస్సు నడుపు తేదీలు- 27/11/23, 04/12/23 నుండి 11/12/23. ప్రజలు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## బాల్య వివాహాలు, మహిళలపై హింస గురించి అవగాహన



**కాశి నాయన,మేజర్ న్యూస్:** మండల సమైక్య కేంద్రంలో ఈ సమావేశం నిర్వహించారు కాశినాయన మండలంలో నర్సాపురం నందు మహిళా సభ్యులతో ర్యాలీ మరియు ప్రతిజ్ఞ సమావేశం మూలను నిర్వహించి బాల్య వివాహాల గురించి మరియు మహిళలపై హింస గురించి అవగాహన కల్పించడం జరిగినది ఈ సమావేశంలో మండల సమైక్య కార్యదర్శి నజీమా, వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ సిసి అనంతయ్య సునీల్ ప్రతాప్ సిద్దయ్య విజయ్ కుమారి మరియు అకౌంటెంట్ రాజశేఖర్ యానివేటర్స్ ఈ ఓ ఏ ఎస్ మరియు గ్రామ సంఘాల మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది ఇలాంటి సమావేశాలు మరెన్నో జరుపుకోవాలని చాలా సంతోషకర విషయమైని వెలుగు ఏపిఎం ఆయన వారితో తెలియజేశారు.

## పరిమితికి మించి పిల్లలను ఎక్కిస్తే చర్యలు

### -జిల్లా ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** పరిమితికి మించి కూలు వాహనాల్లో పిల్లలను ఎక్కిస్తే... వాహనాలు సీజ్ సీజ్ చేయడంతో పాటు.. జరిమానా, కేసులు నమోదు చేస్తామని జిల్లా ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్ హెచ్చరికలు జారీ చేశారు. స్కూలు పిల్లల్ని రవాణా చేసే ఆటోలలో పరిమితికి మించి రవాణా చేస్తున్నారని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆయన ఆదేశాల మేరకు.. శనివారం ప్రత్యేక తనిఖీ బృందాలతో ఆయన కడప నగరంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అధిక లోడుతో విద్యార్థులను రవాణా చేస్తున్న ఆరు ఆటో రిక్షాలను సీజ్ చేసి.. తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ముగ్గురు సామర్థ్యం గల ఆటోలలో ఆరుగురు స్కూల్ విద్యార్థులు, నలుగురు సామర్థ్యం గల ఆటోలు అయితే 8 మంది విద్యార్థులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అలాగే స్కూల్ బ్యాగులు క్యారియర్లు మొదలైనవి ఆటో రిక్షా కి బయటవైపు వేలాడదీయరాదని, వెనుక వైపు డోరు ఓపెన్ చేసి పిల్లలని కూర్చోనీయరాదన్నారు. పిల్లలే మన భవిష్యత్తు.. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత స్కూల్ యాజమాన్యాలు కూడా వారి పిల్లల కోసం శ్రద్ధ వహించి పరిమితికి లోబడి మాత్రమే ఆటోలో విద్యార్థులను పంపించవలెనన్నారు. కాగా ఈ దాడులు తరచూ కొనసాగుతాయని ఉపరవాణ కమిషనర్ మీరా ప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో మోటార్ వాహనాల తనిఖీ అధికారులు వై. ప్రసాద్, శ్వేత, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్‌కు ఆర్థిక సాయం చేసిన గంటా నరహరి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**రాజంపేట పట్టణంలోని 11 వార్డుకు కౌన్సిలర్ గా పనిచేసి, అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ కౌన్సిలర్ షేక్ బాషా కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని టిడిపి నేత గంటా నరహరి అందజేశారు.ఈ సందర్భంగా, మాట్లాడుతూ పేద వారికి సహాయం చేయడం చాలా సంతోషం ఉంది అన్నారు ఈ కార్యక్రమం లో టిడిపి రాజంపేట మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో రెండవ రోజు ఘనంగా పవిత్రోత్సవాల కార్యక్రమాలు

**చక్రాయ పేట మేజర్ న్యూస్:** చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో కార్తీక మాసంలో జరిగే పవిత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజు వేద పారాయణం, యాగశాల ప్రవేశం, ద్వారా తోరణం, అగ్ని ప్రతిష్ట, లఘు పూర్ణాహుతి, గోష్ఠి, తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. యాగ్నిక స్వామి బివిఎస్ఎస్ఏఎన్ఎస్ రామానుజాచార్యులు వారి శిష్య బృందం 10 మంది కలిసి ఎంతో నిష్టతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. వీరికి ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, వేద పారాయణదార్ రామమోహనశర్మ సహకారమందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్



అలవలపాటి ముకుంద రెడ్డి దంపతులు, ఛైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.అన్న ప్రసాద వితరణ: ఉత్తర ప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన శ్రీ రామ్ దీన్ చౌదరి 4 వేల మంది భక్తులకు అన్న ప్రసాదం వండి వడ్డించడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే ముస్లింల అభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి)**ఎన్.వి.ఆర్ కళ్యాణమండపం నందు శనివారం జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లాల మైనార్టీ సదస్సులో ముస్లిం ప్రముఖులు పిలుపునిచ్చారు.మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్,మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ దొమ్మలపాటి రమేష్,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.ఎం. ఫర్వీన్ తాజ్,రాజంపేట పార్లమెంట్ ముస్లిం మైనార్టీ మహిళా అధ్యక్షురాలు షబానా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,పరిశీలకులు షేక్ షావల్లి,అమీర్ బాబు,ముక్తియార్,గాజుల ఖాదర్ బాషా తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ వైకాపా పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.సంక్షేమ పథకాలను పూర్తిగా నిలిపివేశారని,ముస్లింల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ 2019 ముస్లిం మైనార్టీలకు అనేక హామీలు ఇచ్చి,గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనంతరం తీవ్ర అన్యాయం చేశారన్నారు.చంద్రబాబు కంటే తాను ఎక్కువగా ముస్లింలకు లబ్ధి చేకూరుస్తానని చెప్పి వారిపై దాడులు జరుగుతుంటే చోద్యం చూస్తున్నారని విమర్శించారు.ఇక కరోనా సమయంలో ఎంతోమంది ముస్లింలు వైద్యం చేసుకోవడానికి ఆర్థిక స్తోమత లేక తమ ఇళ్లలోనే ప్రాణాలు వదిలారని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.ముస్లిం మైనార్టీకి చెందిన ఓ వ్యక్తి ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారని,ఆయనతోపాటు మరికొంత మంది ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలుగా కొనసాగుతున్నారని, అయితే కనీసం ఏ ఒక్కరూ ముస్లింల శ్రేయస్సుకు పాటుపడకపోవడం బాధాకరమన్నారు. వైకాపా నాలుగన్నరేళ్ల పాలనలో ముస్లిం మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు జరిగాయని అబ్దుల్ సలాం,విద్యార్థిని మిస్బాలాంటి వారు ఎంతోమంది బాధితులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీ విభాగానికి చెందిన ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యేలకు వారి స్వప్రయోజనాలే తప్ప ముస్లిం మైనార్టీల సంక్షేమం అవసరం లేదన్నారు.సచార్,రాజేంద్రనాథ్ కమిటీలు ముస్లిం మైనార్టీలు చాలా వెనుకబడి ఉన్నారని నివేదికలు అందజేయడం జరిగిందన్నారు.అయితే ముస్లింలను ఆదుకోవడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.బ్రిటిష్ వారి కంటే ముందు భారతదేశాన్ని మొగల్ చక్రవర్తులు పాలించారని అప్పట్లో జిడిపి 27 నుండి 29 శాతం ఉండేదన్నారు. అదేవిధంగా ఢీల్లీలోని ఇండియా గేట్ లో 90 వేలకుపైగా మంది స్వాతంత్ర సమరయోధుల పేర్లు ఉంటే,అందులో 77,000 ముస్లింలు ప్రముఖులు పేర్లు ఉండటం ముస్లింల ఘన చరిత్రకు అద్దం పడుతోందన్నారు.ఇక తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు గొప్ప పరిపాలనదక్షుడు,లౌకికవాదిని కితాబునిచ్చారు.గోద్రా అల్లర్ల సంఘటన సమయంలో అప్పటి ప్రధాని వాజ్ పేయి,బిజెపి అగ్రనేత ఎల్.కే.అద్వానీలను నేరుగా మాట్లాడి ఇటువంటి సంఘటనలు దేశ అభివృద్ధికి మంచిది కాదని,అన్ని మతాలవారు కలిసి జీవించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించిన గొప్ప నాయకుడని కొనియాడారు. చంద్రబాబు పాలనకు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాలనకు ముస్లిం మైనార్టీలు తేడా గమనించాలని,వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీని ఇంటికి సాగనంపాలన్నారు.అదేవిధంగా అంతా ఏకతాటిపై నడిచి తెలుగుదేశం పార్టీ గెలిపించుకోవాలని,తద్వారా ముస్లింల పక్షపాతి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ ముస్లింల పథకాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తూట్లు పొడిచారన్నారు.ముఖ్యంగా దుకాన్ - మాకాన్,ముస్లింల విదేశీ విద్య,షాదీ ముబారక్,రంజాన్ తోఫా వంటి పథకాలను నీరుగార్చార న్నారు. వైకాపా ప్రభుత్వంపై ముస్లిం మైనార్టీలు పోరాటానికి సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.రఫీ,సయ్యద్ సుహేల్,నాదెండ్ల విద్యాసాగర్,నవీన్ చౌదరి,ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్,అడపా సురేంద్ర, జగదీష్,పఠాన్ ఖాదర్ ఖాన్,నాగూర్ వల్లి,షంషీర్, ఇంతియాజ్, ఖాజా హుస్సేన్,లతీఫ్,తౌఫిక్, సికిందర్,నిషార్ అహమద్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లాల నుండి టిడిపి మైనార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

## సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే

**(మొదటి పేజీ తరువాయి)**ఏ. నారాయణ స్వామి మాట్లాడుతూ.. సమాజంలో దివ్యంగులు కూడా.. ఒకరుగా ఉండాలన్న.. సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా తీసుకురావడం గర్వించదగ్గ విషయం అన్నారు. 16 మాసాల క్రితం జిల్లాకు వచ్చినపుడు దివ్యంగులకు సహాయ ఉపకరణాల అవసరాన్ని గుర్తించి కలెక్టర్ తో చర్చించడం జరిగిందన్నారు. వెంటనే అందుకు సంబంధించిన కార్యాచరణ చేపట్టిన జిల్లా కలెక్టర్.. ఆలింకో ప్రతినిధులతో మాట్లాడి 42 క్యాంపులు, 6509 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. ఆ మేరకు వారి వారి అవసరాలను గుర్తించి సహాయ ఉపకారణాలను అందివ్వడం జరుగుతోందన్నారు. ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మాట్లాడుతూ.. రాష్ట్రంలో దివ్యంగులు.. ఏ ఒక్కరూ కూడా అసంతృప్తిగా జీవితం గడపకూడదనేదే.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అని.. అదే ఆశయంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ సహకారం, ఆలింకో సంస్థ ఔధార్యంతో దివ్యంగులకు సరికొత్త జీవితాన్ని అందించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దివ్యంగుల అవసరాలను తీర్చతగిన అత్యాధునిక సహాయక పరికరాలు పునరావాస సేవలను అందించడం జరుగుతోందన్నారు. కాగా.. అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన ఆప్టిమైజ్డ్ వర్క్‌ఫ్లోలు, అత్యంత నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ తయారీ సౌకర్యాలతో అధిక నాణ్యత గల పరికరాలను అలిమ్కో సంస్థ ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే.. బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలోని 6,509 మంది దివ్యంగుల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, ఆలింకో సంస్థ ఔధార్యం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ బృహత్తర మహా కార్యంగా దిగ్విజయం అయిందన్నారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన మండలాల్లో స్క్రీనింగ్ విజయవంతంగా అమలు చేసిన అనంతరం.. అదే స్ఫూర్తితో.. జిల్లా కలెక్టర్ అన్ని మున్సిపాలిటీలతో సహా మిగిలిన అన్ని మండలాల్లో ఉన్న దివ్యంగులకు కూడా వైద్య బృందం ద్వారా.. స్క్రీనింగ్ టెస్టులను విజయవంతంగా పూర్తి చేయిందా జిల్లా వ్యాప్తంగా మొత్తం 30,520 మంది దివ్యంగులకు 21,671 ప్రీ స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించి.. 12,765 మంది దివ్యంగులకు సంబంధించి వారికి అవసరమైన కృత్రిమ అవయవాలు, సహాయక ఉపకరణాలను అందించేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఏ పివో ప్రభాకర్ రెడ్డిలు, డిసేబుల్ శాఖ ఎడి కృష్ణ కిషోర్, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.

---

## పేదల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**(మొదటి పేజీ తరువాయి)**కలెక్టర్ గారి కృషితో పట్టాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. బ్రహ్మాండమైన ల్ ఔట్ నిర్మితమవుతోందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, పేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ,108,104 సేవలు, ఉన్నత చదువుల కోసం ఫీజు రీయంబర్స్ మెంట్ తదితర ఎన్నో పథకాలును దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ అందించి ప్రజల మనసుల్లో శాస్వితంగా నిలిచారన్నారు అదే స్ఫూర్తితో సీఎం జగన్ ప్రజల చెంతకే పాలనను అందించేందుకు సచివాలయ, వాలంటరీ వ్యవస్థలును తెసుకువచ్చారన్నారు .స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్ల చరిత్రలో 30 లక్షల ఎకరాలకు పేదలకు భూములకు హక్కులను కల్పించిన ఘనత సీఎంజగన్‌కు దక్కుతుంద న్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా జగన్ పేరొందారన్నారు.2004-2009 వైఎస్ఆర్ హయాంలో భూ పంపిణీ జరిగిందని, ఆ తరువాత ఒక యేడాది భూ ప్పంఏరోమ్పిఫాణ జరిగిందని, ఆ తరువాత పేదలకు భూ పంపిణీ జరగలేదన్నారు.ప్రస్తుతం జగన్ పాలనలో భూ పంపిణీ జరుగుతోందన్నారు. సందర్భంగా తహసీల్దార్ మహేశ్వరి భాయి ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ,మండల ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ పేదలకు భూ పట్టాల పంపిణీతో శాశ్విత ప్రయోజనం కలుగుతోందన్నారు. ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం అభివృద్దే జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందన్నారు. మండల నాయకులు గొర్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతిగా సీఎం జగన్ పేరొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సర్పంచులు మోహన్, ముసల్ రెడ్డి, అంచల రామచంద్ర, పాల వెంకట రమణ నాయుడు, వెంకట రమణ నాయక్, ఎంపిటిసిలు శ్రీధర్ రెడ్డి, కాకులపల్లె రమణా రెడ్డి, నాయకులు మానవతా యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి,మాజీ సర్పంచ్ శంకర్ రాజ యాదవ్, శివశంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్ పాలనలో ఆర్థిక అరాచకత్వం

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** జగన్ పాలనలో ఆర్థిక అరాచకత్వం హద్దులు మీరి సాగుతోందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సాక్షాత్తు కాగ్ ఈ విషయాన్ని చెప్పిందన్నారు. బడ్జెట్ లో చూపిన విధానానికి దగ్గరగా వివిధ అంశాలకు వ్యయం ఉంటుందని, జగన్ పాలనలో బడ్జెట్ కు ఏమాత్రం విలువ లేదన్నారు. 2023 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు రూ.73.694 కోట్లను ఎటువంటి కేటాయింపులు లేకుండానే ఖర్చు చేసినట్లు కాగ్ గుర్తించిందన్నారు. నిధులు ఏయే శాఖలకు ఖర్చు చేశారన్న వివరాలు కూడా లేవన్నారు. కేటాయించిన నిధుల కన్నా అదనంగా రూ. 8.732 కోట్లను కొన్ని శాఖల్లో ఖర్చు చేసినట్లు కాగ్ గుర్తించిందన్నారు. వివిధ అంశాలకు సంబంధించి రూ.34171 కోట్లు కేటాయించినప్పటికీ, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని కాగ్ స్పష్టం చేసిందన్నారు. ఆర్థిక అరాచకత్వంతో పాటు రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా చేసిందని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాబోవు ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని దించడమే ఏకైక పరిష్కారమని తులసిరెడ్డి అన్నారు.

**చాపాటి మరణం బాధకరం..** కుప్పాలపల్లి గ్రామానికి జూనియర్ లైన్ మెన్ చాపాటి రామచంద్రారెడ్డి శుక్రవారం విద్యుత్ షాక్ కు గురై చక్రాయపేట మండల గొల్లపల్లి గ్రామం వద్ద మరణించారు. రామచంద్రారెడ్డి భౌతికకాయానికి తులసిరెడ్డి, రామకృష్ణారెడ్డి, అమర్నాథరెడ్డి, నరసింహారెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు తదితర కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. చాపాటి మరణం బాధకరమని, ఆయన కుటుంబ సభ్యులకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయని పునరావృత్తం కాకుండా విద్యుత్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తులసిరెడ్డి అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు వంటపాత్రలు పంపిణీ



**చెన్నూరు మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా నాణ్యమైన వంట పాత్రలను అందించడం సంతోషదాయకమని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా మొట్టమొదటిసారిగా వంట పాత్రలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. మండలంలోని 43 పాఠశాలలకు పాత్రలు సరఫరా చేయడం జరిగిందని.పాఠశాల విద్యార్థులు అనుగుణంగా కిట్లు పంపిణీ చేశామన్నారు. అనంతరం మండల విద్యాశాఖధికారి గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు బాగచదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలన్నారు.వంటపాత్రలను పాఠశాల యందు సక్రమంగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.మండల రెండవ విద్యాశాఖధికారి సునీత మాట్లాడుతూ పాఠశాల ఆవరణలోనే వంట చేసేటట్లు చూడాలని పాత్రలు శుభ్రంగా వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉన్నత పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉల్లి గడ్డల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు మొర

**దువ్వూరు, మేజర్ న్యూస్:** కృష్ణాపురం ఉల్లి పంటలను( కెపి ఉల్లి) పరిశీలించిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మైకల్ రాజీవ్. శనివారం మండల పరిధిలోని చిన్న సింగన పల్లె,మదిరేపల్లె చల్లబసాయపల్లె గ్రామాలలోని కె.పీ ఉల్లి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మైఖేల్ రాజీవ్ మాట్లాడుతూ కేపీ ఉల్లి పంటకు కొన్నిచోట్ల చుట్ట తెగులు వైరస్ వంటి రోగాలు వచ్చాయని వీటికి సైంటిస్టులు చెప్పిన ప్రకారంతామర పురుగులు నివారించడానికి ఫీవ్రానిల్1లీటరు నీటికి 2 యంయల్ కలిపి లేదా పెగాసిన్ 1గ్రాము కలిపి పిచికారి చేయాలని ఆయన సూచించారు. రైతులు దుక్కిలో ట్రైకోడెర్మ కల్చర్ను వేసుకున్న ఎడల వేరుకుళ్ళు రోగాన్ని అరికట్టవచ్చునని ఆయన సూచించారు.



కార్యక్రమంలో మైదుకూరు ఆర్టికల్చర్ అధికారి రామకృష్ణ, విహెచ్ ఏలు గంగా ఈశ్వరి ,మధుసూదన్ రెడ్డి, కే.పీ ఉల్లి సంఘ నాయకులు నారుపల్లెజగన్మోహన్ రెడ్డి, చిన్న సింగన పల్లె రైతులు పాల్గొన్నారు.







# మదనపల్లిలో దొంగలు స్వైర విహారం

**-షట్టర్లు ఎత్తి వరుసగా లూటీకి పాల్పడ్డ దొంగలు..**

**-పలు దుకాణాల్లో లక్షల్లో నగదు, పరికరాలు అపహరణ..**

**-ఒకే రోజు జరిగిన చోరీలతో బెంబేలెత్తుతున్న జనం..**

**-పోలీసుల్లో మొదలైన కలవరం...**

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**ఉమ్మడి చిత్తూరు జిల్లా, మదనపల్లిలో దొంగలు స్వైర విహారం చేశారు. శుక్రవారం అర్థ రాత్రి షట్టర్లు ఎత్తి దుకాణాల్లో వరుసగా లూటికి పాల్పడ్డారు. రూ.లక్షల రూపాయల నగదు, విలువైన పరికరాలను దొంగలు దోచుకెళ్ళారు. ఒకే రోజు వివిధ దుకాణాల్లో దొంగలు చోరీలకు పాల్పడడంతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. దొంగల స్వైరబిహారంతో పోలీసుల్లో కలవరం మొదలైంది. ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న మదనపల్లి పట్టణంలో దొంగలు పడి ప్రజాధనాన్ని దోచుకుపోవడంతో పోలీసుల పని తీరును బహిర్గతం చేస్తోందని మేధావులు విమర్శలు గుప్పిస్తున్నారు. రాత్రి వేళ పోలీసుల గస్తీలు లేకపోవడంతో పాటు వర్షంకారణంగానే దొంగలు ఈ చోరీలకు పాలపడ్డారని చెప్పకనే చెప్పవచ్చు. ముఖ్యంగా ఓ నేతకు ఇష్టం లేని కారణంగా సీఐ, ఎస్సైలు వెళ్లిపోవడం, స్టేషన్లలో సిబ్బంది కొరత కారణంగా చాలీ చాలని సిబ్బందితో ఉన్న పోలీసులు విధులు నిర్వర్తించలేక సవాళ్లు, సమస్యలు ఎదుర్కొంటున్నారు. మదనపల్లి పట్టణం నిమ్మనపల్లి రోడ్డు సర్కిల్లో మూడు దుకాణాలు, తారకరామా సర్కిల్ ఎదురుగా ఉన్న రెండు దుకాణాలు, ఎన్టీఆర్ సర్కిల్ లోని ఫోటో స్టూడియో, కదిరి రోడ్డు ప్రశాంత్ నగర్ బోర్డు వద్ద ఉన్న హార్డువేర్ అండ్ పెయింట్ షాపులో శుక్రవారం రాత్రి దొంగల గుంపు రెండు బృందాలుగా ఏర్పడి. షట్టర్లు తొలగించి ఏకకాలంలో లూటీలకు పాల్పడ్డారు. సుమారు రూ. 7 లక్షలు షాపుల్లో దొరికిన నగదు, విలువైన పరికరాలతో పరారయ్యారు. మదనపల్లిలో వరుస చోరీల ఘటన తెలుసుకున్న దుకాణాల యజమానులు సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. దొంగలు చోరీలకు పాల్పడ్డ దుకాణాలలో క్లూస్ టీం తో వేలిముద్రలు ఇతర ఆధారాలు సేకరించి దొంగల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశారు.

# మళ్లీ ఘాటెక్కుతున్న ఉల్లి

### -ఏడాది క్రితం ఇదే పరిస్థితి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఉల్లిపాయల ధరలు రోజురోజుకు పెరిగిపోవడంతో మళ్లీ ఉల్లి ఘాటెక్కుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కచ్చితంగా ఏడాది క్రితం ఉల్లిపాయలు కిలో 20 నుంచి 200 రూపాయలు వరకు ధర పలికిందని ప్రస్తుతం మార్కెట్లో ఉల్లిపాయలు ధర కిలో రూ80 నుంచి 90 రూపాయలు వరకు ధర ఉండడంతో ప్రజలు దినదినానికి కిలోకొనే సామాన్య ప్రజలు అరకిలో కూడా కొనలేకపోతున్నామని చెబుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం కిలో ఉల్లిపాయలు రూ 30 నుంచి 40 రూపాయాలు ఉండేవి ఇందులో గ్రేడ్ వన్ కిలో రూ 50 రూపాయలు ఇలా ధరలు పలికేవి. ప్రస్తుతం మార్కెట్లో 80 రూపాయలు నుంచి 90 రూపాయల వరకు ధర ఉండటం వలన జిల్లా వ్యాప్తంగా ఉల్లి తగ్గే పరిస్థితులు లేవని కొందరు ఉల్లి రైతులు చెబుతున్నారు. నిత్యం వంటకాలలో ఉల్లిని తప్పకుండా వాడేవారు ప్రస్తుతం అర కిలో అదేవిధంగా ప్రజలు కాల్ కిలో చొప్పున కొనుగోలు చేసి కాస్త కూస్తో కూరల్లో వాడుకుంటున్నామని చెప్తున్నారు. ఏది ఏమైనా అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రైల్వే కోడూర్ పీలేరు, తమ్మళ్ళపల్లి మదనపల్లి, రాయచోటి ప్రాంతాలలో ఉల్లి పంటలను తక్కువగా పండించడం వలన కాస్త ధరలు ఎక్కువగానే ఉన్నాయని ప్రాంతాల్లోని రైతులు చెబుతున్నారు పులిని ఎక్కువగా బయట ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడంతోనే ఈ ధరలు ఉన్నాయని అందుకోసమే రోజురోజుకు ఉల్లి ధరలు ఘా టక్కిపోతున్నాయని రైతులతో పాటు ప్రజలు చెబుతున్నారు. ధరలు ఎంతున్నా ప్రజలు తినక మానరు కాబట్టి ఘట్టెక్కిపోతున్న ఉల్లిని ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సామాన్య ప్రజలకు సైతం తక్కువ రేటుకు అందేలా చొరవ తీసుకోవాలని జిల్లాలోని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

**కలికిరి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బి సంపత్ కుమార్ సూచించారు. కలికిరి జడ్పీహెచ్ఎస్ ఇందిరమ్మ కాలనీ క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమార్ టీ. సంద్రవారి పల్లి మరియు ఇందిరమ్మ కాలనీ ప్రాథమిక పాఠశాలను విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు, పిల్లలకు చదువు గురించి టెస్ట్ బుక్, వర్క్ బుక్ కరెక్షన్ గురించి లెసన్ ప్లాన్ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్పి రియాజ్, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.




## మహిళా సాధికారత, యువత భవిష్యత్తుకు చంద్రబాబు భరోసా

**- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ కితాబు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం, ఎగువమాచిరెడ్డి గారిపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే మహిళలకి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారని,మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని,18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకి 1500 రూపాయలు ఇస్తారని,యువగళం నిధి క్రింద నెలకు 3000 రూపాయలు డబ్బులు ఇస్తారని, రైతులకు అన్నదాత పథకం కింద సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇస్తారని, అమ్మఒడి కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15,000 లెక్కన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున తెలుగుదేశం పార్టీని ప్రజలు గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజంపేట బిసి మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ,బూత్ ఇన్చార్జులు గోపన్నగారి శంకర, శ్రీరాములు పాల్గొన్నారు.



## నేడు కార్తీక లక్షదీపారాధన



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీదుర్గా గవిమల్లేశ్వరస్వామి ఆలయంలో నేడు ఆదివారం సాయంత్రం కార్తీక లక్షధీపారాధన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఛైర్మన్ రాఘవేంద్రప్రసాద్ తెలిపారు. అర్చకులు ప్రసాద్ శర్మ నేతృత్వంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





## 135వ ఉరుసు ఉత్సవాలు సయ్యద్ షా అలీ మురద్ షా సాహెబ్

**కడప, మేజర్ న్యూస్ :** పూల చాందిని ముత్తవల్లి సయ్య తాహిరుల్లా ఖాదిరి ఇంటి దగ్గర నుండి ఫకీర్లతో తాశాలతో బయలుదేరి రవీంద్ర నగర్ నుండి పాత బస్టాండ్ మీదుగా ఏడు రోడ్లు చేరుకొని అక్కడి నుంచి మళ్లీ పాత బస్టాండ్ రవీంద్ర నగర్ మీదుగా దర్గా కు చేరుకొన్నింది అక్కడ పూల చాందిని చాదర్ గిలాబు సమర్పించి ఫాతిహా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మత పెద్దలు హుసైని భాష షామీరి మహమ్మద్ పాషా బుఖారి ఇతర జిల్లా నుంచి వచ్చిన గురువులు అనస్ మౌలానా ఆరిఫ్ మోలాల ఇతర రాష్ట్రాల నుంచి కదిలి వచ్చిన ప్రతి ఒక్కరు ఇందులో పాల్గొని సమాధి వద్దకు చేరుకొని సదింపులు చేశారు.

## పోరుమామిళ్లలో అయోధ్య రాముని శోభయాత్ర



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో శనివారం అయోధ్య రాముని శోభయాత్ర ఎంతో కోలాహలంగా జరిగింది పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి మొలకెత్తువ దగ్గర ఉన్న అభయవీరాంజనేయ స్వామి గుడి వద్దకు శోభ యాత్ర ఎంతో ఘనంగా జరిగింది పోరుమామిళ్ల చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు అయోధ్య నుండి తీసుకొచ్చిన అక్షతలను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో తలపై పెట్టుకుని ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు ఈ అక్షతలను చుట్టుప్రక్కల గ్రామాలలోని ప్రతి హిందూ ఇంటికి చేరుస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు ఈ శోభాయాత్రలో మహిళలు చేసిన కోలాట నృత్యం అందరిని ఆకట్టుకుంది అనంతరం ఆంజనేయ స్వామి గుడి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## మార్కెట్ వ్యాపారస్తులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని వ్యాపారులకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని ఈ డిసెంబర్ 21నాటికి వ్యాపారులకు గుర్తింపు కార్డును అందిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవర ణంలో వ్యాపారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ కూరగాయాల మార్కెట్ పనులను త్వరలో పూర్తి చేసి తమకు అందించాలని వ్యాపారులు కోరారు. ఈ మేరకు కొత్త కూరగాయాల మార్కెట్ను త్వరితగతిన పూర్తి చేయించి అక్కడికి తరలించేందుకు కృషి చేస్తామన్నారు. తాడిపత్రి మార్కెట్లో ఉండే విధంగా ప్రతి మూడేళ్లకు ఓసారి వేలంపాట లేకుండా మార్కెట్ అసోసియేషన్ వేలంపాటని నిర్వహించుకునేలా తాము సహకరించాలని కోరారు. ఈమేరకు మున్సిపాలిటీలో ఓ జివోను విడుదల చేయాలని కోరారు. గతంలో ఏ వ్యాపారస్తుడు ఉన్నాడో వారికే అవకాశం కల్పించాలన్నారు. గతంలో ఉన్నటువంటి కాంట్రాక్టర్వ్యవస్థనురూపు మాపి నష్టం వస్తే తానే భరిస్తానని అన్నారు. మార్కెట్ నిర్మాణ పనులు ఇప్పటికే రూ. 16 కోట్ల మేర పూర్తయ్యాయని మరో రూ. 15 కోట్ల మేర పనులు వచ్చే యేడాది



ఏప్రిల్ నాటికి పూర్తి చేసి వ్యాపారస్తులకు అప్పగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు వి. వల్లీ బాషా, ప్రధాన కార్యదర్శి యం. కాశీం, కోశాధికారి ఏ మహేంద్ర నాథ్, గౌరవాధ్యక్షులు ఎన్ జాఫర్ హుస్సేన్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సి.దాదా పీర్, ఉపాధ్యక్షులు జె షబ్బీర్, కే సుబహాన్, ఏ వేణుగోపాల్ రెడ్డి, పి ఖాజా మొహిద్దిన్, సహాయ కార్యదర్శి ఎస్ అల్లా బకా ష్, ఎస్ ఖాజావల్లి, మార్కెట్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ జంప్ విభాగంలో విద్యార్థినికి ప్రథమ బహుమతి




**పోరుమామిళ్ల, మేజర్న్యూస్:** యోగి వేమన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో గత రెండు రోజులుగా జరుగుతున్న ఇంటర్ కాలేజ్ యేట్ స్పోర్ట్స్ మీట్లో పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బియస్సీ విద్యార్థిని ఎ. రేవతి ట్రిపుల్ జంప్ విభాగంలో ప్రథమ బహుమతి మరియు 400 మీటర్స్ పరుగు పందెం విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి సత్తా ఛాటింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సాల్ డాక్టర్ నరేష్ ,వైస్ ప్రిన్సాల్ శ్రీ ప్రకాష్ రావు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహా రెడ్డి మరియు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది రేవతిని అభినందించారు.

## రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారు : మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** జగన్ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు అదోగతి పాలు చేశారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా యువనాయకులు నంద్యాల కొండారెడ్డి విమర్శించారు. 20 వ రోజు శనివారం సాయంత్రం గాంధీ రోడ్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన ముందస్తు మేనిఫెస్టో లోని పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడుని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రస్తుత పరిస్థితి నుండి రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే గాడిలో పెట్టగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగముని రెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, రాజుపాలెం మండలం తెదేపా మాజీ అధ్యక్షుడు ధనిరెడ్డి



రామచంద్రా రెడ్డి నాయకులు వద్ది బాలుడు, వంగల నారాయణ రెడ్డి, ధనియాల రాఘవ రెడ్డి, బాతుబోయిన సుబ్బారావు, బేపారి గౌస్, ఆరిఫ్, గోపవరం లక్ష్మణ్, కాకిరేని పల్లె లక్ష్మీనారాయణ రెడ్డి, అబ్దుల్ రసూల్, పల్లా శంకర్ నారాయణ, మార్తల గురివి రెడ్డి, కాట్ రెడ్డి, ఆవుల కృష్ణ రెడ్డి, చౌటపల్లె రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం పుణ్యక్షేత్రంలో కోటి మహా ద్విపోత్సవం



**కమలాపురం మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో ఈనెల 26న నేడు ఆదివారం కార్తీకమాస పౌర్ణమి సందర్భంగా కోటి మహా దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సాయినాథ్ శర్మ తెలిపారు, ఈ మహాత్ర కోటి దీపోత్సవం సేవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలన్నారు, కమలాపురంలోని స్వామి వివేకానంద హై స్కూల్ ( పెంచలయ్య స్కూల్) దగ్గర నుంచి రామాపురం పుణ్యక్షేత్రంలో కోటి మహా ద్విపోస్తవంలో పాల్గొనే భక్తుల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు, హరిహర దేవతామూర్తులకు నిత్య కళ్యాణం జరిగే ఈ ఆలయానికి ఎంతో విశిష్టత ఉందన్నారు, అదే రోజు ముందుగా సాయంత్రం4:30 గంటలకు శ్రీ వల్లి, దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తామన్నారు, సాయంత్రం 5:30 గంటలకు కోటి దీపోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ...

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ మండలం లక్ష్మీ పాలెం గ్రామ సచివాలయాన్ని ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓకే చోట సచివాలయం రైతు భరోసా కేంద్రం వైయస్సార్ క్లినిక్ డిజిటల్ లైబ్రరీ పాలకేంద్రం అన్నీ కూడా ఒకే చోట నిర్మించడం జరిగిందని ఇది ప్రజలకు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుందని జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా ప్రజలకు నేరుగా వారి ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్నారని ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా నెరవేర్చడం జరిగిందని అందుకే ప్రజలందరూ కూడా మళ్లీ జగనన్నే కావాలి రావాలి అని కోరుకుంటున్నారని అన్నారు అభివృద్ధి సంక్షేమం రెండు కూడా రాష్ట్రంలో బాగా జరుగుతున్నాయని 2024లో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు.



## ప్రైవేట్ బస్ ట్రావెల్స్‌ల నిలుపు దోపిడీని అరికట్టండి

### -టిడిపి అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో హైదరాబాదు బెంగుళూరు చెన్నై విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్ బస్సుల యాజమాన్యాల నిలుపు దోపిడీని అరికట్టాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆర్టీవో కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శనివారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు ఆయన వినతిపత్రం అందజేశారు పొద్దుటూరు ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు రోజుకు ఒక టికెట్ ధరను నిర్ణయిస్తూ ఇష్టమొచ్చిన రీతిలో డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు ఆర్టీసీ బస్సుల కంటే దాదాపు రెండు రెట్లు అధికంగా టికెట్టు ధర వసూలు చేస్తున్నారని వాపోయారు ఎవరైనా ప్రయాణి కులు ప్రశ్నిస్తే బస్సు సిబ్బంది ఉమ్మడిగా దాడికి సిద్ధపడుతున్నారని తప్పనిసరి పరిస్థితుల్లో వెళుతున్న ప్రయాణికుల నుండి బస్సు యాజమాన్యాలు నిర్ణయించిన ధరకే చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు దీనికి అంతటికి ఆర్టిసి సర్వీసులు తగినంతగా లేకపోవడం అని తెలిపారు పండుగ సమయాలలోనే కాకుండా శనివారం ఆదివారంలో కూడా అధిక రేట్లతో టిక్కెట్ ధర వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎంతో వేయా ప్రయాసలకోర్చి చదివిస్తున్న పిల్లలను నగరాలలోని విద్యాలయాలకు పంపించాలంటే ప్రైవేటు బస్సు ధరలు భారమవుతుందన్నారు తక్షణమే ప్రైవేటు ట్రావెల్స్ పై ధరల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీవోకు ఆయన ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆర్టీవో ప్రైవేటు బస్సుల యాజమాన్యాలపై గతంలోనే కేసులు నమోదు చేశామని తిరిగి మరోసారి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఒక వారంలోగా చర్యలు తీసుకోని పక్షంలో ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజా సంఘా లతో కలిసి అఖిల పక్ష కమిటీ ఏర్పాటు చేసి ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈనెల 27 సోమవారం కడప జిల్లా కలెక్టర్ ను జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



# చంద్రబాబు అంటే అభివృద్ధి...అభివృద్ధి అంటే చంద్రబాబు

కడప నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఆర్ మాధవి..



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** బాబు షురుటి భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శ్రీరాంనగర్ కాలనీ 3వ డివిజన్ లో ఇంటి ఇంటికి తిరిగిన కడప నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డి, ప్రతి ఇంటికి వెళ్లి ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం లోనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు, ప్రజలకు ఉపయోగపడే పథకాలు అందించిన ఘనత టిడిపి ప్రభుత్వం దే అన్నారు, 10 ఏళ్లుగా ఎమ్మెల్యే అని గొప్పలు చెప్పుకు ంటున్నారు, కడపలో అభివృద్ధి ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు, చెప్పుకోవడమే కానీ ప్రజలకు కడప ఎమ్మెల్యే ఎవరో తెలియదు అంటున్నారు, ప్రజల్లో తిరుగుతే ప్రజల సమస్యలు తెలుస్తోంది అన్నారు, రోడ్లు,డ్రైనజీ,లేకప్రజలుతీవ్ర ఇబ్బందులో ఉన్నార న్నారు, మళ్లీ చంద్రబాబు సిఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నార న్నారు, రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపే సమయం త్వరలోనే ఉందన్నారు, అభివృద్ధి జరగాలన్న ప్రజ లంతా సుఖ సంతోషాలతో ఉండాలని తెలుగుదేశం పార్టీఅధికారం లోకివచ్చిమళ్లీ చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే సాధ్యమవుతుందన్నారు, ఈ కార్యక్ర మంకృష్ణరెడ్డి, వికాస్‌హరిరామకృష్ణ, శ్రీను, సుబ్బయ్య ,భాస్కర్, రమణరెడ్డి,శివరెడ్డి,సుబ్బారాయుడు,ప్రసాద్, అబు జార్ , టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి



ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేస్తున్న క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమార్

**కలికిరి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బి సంపత్ కుమార్ సూచించారు. కలికిరి జడ్పీహెచ్ఎస్ ఇందిరమ్మ కాలనీ క్లస్టర్ ప్రధా నోపాధ్యాయుడు సంపత్ కుమార్ టీ. సంద్రవారి పల్లి మరియు ఇందిరమ్మ కాలనీ ప్రాథమిక పాఠశాలను విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు, పిల్లలకు చదువు గురించి టెస్ట్ బుక్, వర్క్ బుక్ కరెక్షన్ గురించి లెసన్ ప్లాన్ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్పి రియాజ్, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు హెచ్ఐవీపై అవగాహన...

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు హెచ్ఐవీ పై అవగాహన కల్పించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, అన్నమయ్య జిల్లా డిఏపిసియు వారి ఆదేశాలతో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని కృషి స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎలా వ్యాపిస్తుంది, నివారణ చర్యలు, టీబీ ఎలా వ్యాపిస్తుంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, వైద్యాధికారి కిరణ్ కుమార్, ఎల్ టి లక్ష్మీకాంత్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, కృషి స్వచ్ఛంద సంస్థ సభ్యులు భారతి, ఉమాదేవి, మంజుల, పాల్గొన్నారు.



## ప్రతి పాఠశాల నుండి స్కూల్ డెవలప్మెంట్ ప్లాన్ తప్పనిసరి



**సిద్దవటం మేజర్ న్యూస్ :** ప్రతి పాఠశాల హెచ్ఎంలు స్కూల్ డెవలప్మెంట్ ప్లాన్లను తప్పనిసరిగా నమోదు చేయాలని ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీ నరసింహ రాజు అన్నారు. ఆయన శనివారం జడ్పీహెచ్ఎస్ సిద్ధవటం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పేరెంట్స్ మీటింగ్‌పెట్టివిద్యార్థులవిద్యాబోధనపైతల్లిదండ్రులకు తెలియ జేయాలన్నారు. ఎంఈఓ శంకరయ్య, ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి

– వైకాపా యువనేత కావలి క్రిష్ణతేజ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూతప్పనిసరిగాఓటు నమోదు చేసుకోవాలని వైకాపా యువనేత కావలి క్రిష్ణతేజ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం పౌరులకు కల్పించిన గొప్ప ఆయుధమన్నారు. ఓటు నమోదు చేసుకు నేందుకు ఈనెల 30న ఆఖరి రోజు అన్నారు. అలాగే ఆయా సచివాలయాల పరిధిల్లో ఓటరు లిస్టులుఅందుబాటులో ఉన్నాయని, వాటిలో తమ పేర్లు ఉందో లేదో తెలుసుకోవాలని కోరారు.

# సిటిఎం క్రాస్ రోడ్డులో గడపగడపకు మన ప్రభుత్వం

– హాజరైన ఎమ్మెల్యే నవాజ్ బాషా – ప్రజాసమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చేపట్టిన గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం మదనపల్లె మండలం,సిటిఎం పంచా యతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవాజ్ బాషా హాజరయ్యారు. ముందుగా సర్పంచ్ ఈశరమ్మ, సీనియర్ నాయ కులు బండపల్లి అక్కులప్ప ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. సీనియర్ నాయకులు బండపల్లి అక్కులప్ప ప్రతి ఇంటికి ఎమ్మెల్యే నవాజ్ బాషాను తీసుకువెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ఎమ్మెల్యే వాకబు చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టా త్మకంగా తీసుకున్న గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతిఇంటాసంక్షేమ పథకాలు అం దు తున్న తీరు స్వయంగా తెలుసు



కుని పరిష్కారం చూపడం జరుగు తోందని వెల్ల డించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాలలో అమ్మఒడి,వైయస్సార్ పెన్షన్ కానుక,రైతు భరోసా, ఆసరా, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ,వైయస్సార్ గృహ నిర్మాణం తదితర పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందుతున్నాయని వివరించారు. మురుగునీటి కాలువలు,గృహ నిర్మాణ బిల్లులు,నీటి సౌకర్యం,చేతి బోర్ల మరమ్మత్తులు లాంటి సమస్యలు రాకుండా చూసు కోవాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులతోపాటుప్రభుత్వ అధికా రులు, సచి వాలయంసిబ్బంది,గృహసారథులు పాల్గొన్నారు.

## నేడు షిర్డీ సాయిబాబా ఆలయంలో జ్వాలా తోరణం



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధి లో వెలసి ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలోఆదివారంరాత్రి దీపారాధన, వైభవంగా జ్వాల తోరణం నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలి పారు. ఆదివారం రాత్రి జ్వాలా తోరణం (పాగా) వెలిగిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి తీర్థ ప్రసాదాలను స్వీకరిం చాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలతో లబ్ధి

జేసిఎస్ కన్వీనర్ పార్లపల్లి కిషోర్, కౌన్సిలర్ రాజశేఖర్

**పులివెందుల మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని జెసిఎస్ కన్వీనర పానపల్లి కిషోర్ మరియు కౌన్సిలర్ రాజ శేఖర్ లు తెలిపారు. శుక్రవారం ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల మున్సిపాలిటీపరిధిలోనిస్థానికబాకరాపురం సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కుజగనన్నేఎందుకుకావాలంటే కార్యక్రమం లో భాగంగా జగనన్న అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియ చేస్తున్న జేసియస్ పట్టణ కన్వీనర్ పార్నపల్లికిషోర్,వార్డ్‌కౌన్సిలర్‌రాజశేఖర్‌రెడ్డికార్యక్రమం లో సచివాల యం కన్వీనర్ నజీర్,గృహ సారదులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## గ్రంథాలయ ఉత్సవాలు పుస్తకాలతో స్నేహం చేయాలి

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండల పరిధిలోని టి.కమ్మపల్లి గ్రంథాలయ ఉత్సవాల ముగింపు కార్యక్రమం గ్రంథాలయ నిర్వాహకుడు జి.శ్రీను ఆధ్వర్యంలో శనివారం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామపెద్దకాపెర్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలతో స్నేహం చేయడం అలవాటు చేసు కోవాలని సూచించారు. దీనివల్ల జ్ఞానాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. పుస్తక పఠనంతో విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్‌పరీక్షలలోఉపయోగపడేమాదిరిప్రశ్నపత్రాలమెటీరియల్ అందజేశారు. ఇంచార్జ్ ప్రధానో పాధ్యా యులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, బాల నరసింహులు, ఆసిఫ్ భాష పాల్గొన్నారు.



## అభి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**కమలాపురం మేజర్ న్యూస్ :** యర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామంలో నీ ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథ శరణాలయం నందు డోన్‌పట్టణంకి చెందిన బండపల్లి పెద్దులమ్మ (70 )సం అనే వృద్ధురాలు అనారోగ్యంతో ఆశ్రమంలో సోమవారం మరణించడం జరిగింది. ఈవిషయాన్ని ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథ శరణాలయం చైర్మన్ నాగేంద్ర చరవాణిలో అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్.విజయబాబుకుతెలియజేయగా కమలా పురంఅభిచారిటబుల్‌ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది...



## రాజ్యాంగ ఫలాలు అందరికి అందాలి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని బాలాజీ హైస్కూల్ డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రా రెడ్డి అన్నారు. శనివారం స్థానిక బాలాజీ హైస్కూల్ నందు ముందస్తు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలోని సభ్యులు చర్చించి ఎన్నో సవరణల అనంతరం నవంబర్ 26 న రాజ్యాంగం ఆమోదించారన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 ను రాజ్యాంగం ఆమోదించ బడిన రోజుగా జరుపుకుంటామన్నారు. రాజకీయనాయకులకు, పాలకులకు, అధికారులకు, దేశ ప్రజలకు రాజ్యాంగం దిక్సూచి లాంటిదన్నారు. రాజ్యాంగంలోని ప్రవేశిక (ప్రియాంబుల్) ను వినిపించారు. అనంతరం ప్రతి నెల నాల్గవ శనివారంను నో బ్యాగ్ డేగా ప్రకటించి పిల్లలకు మోరల్ వ్యాల్యూస్, గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రసాద్ రెడ్డి, ఖాసీం, సత్యానందం, మహబూబ్ భాష, హృసి కేశవ ఆచారి, భరత్, ప్రసాద్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా బషీర్‌కు 30 వేలు వితరణ



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో షేక్ రఫీ అహమ్మద్ కుమారుడు బషీర్ అహ్మద్ లెగ్మెంట్ శస్త్ర చికిత్స కొరకు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి శనివారం 30 వేల రూపాయల ఆర్థికసాయం అందించారు.రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా , ముక్కా రూపానందరెడ్డిఫౌండేషన్ఆదుకొంటున్నదనిఆయనఅన్నారు. ఈ సందర్భంగా నిజాం, కరీముల్లా, శంషీర్ బాషా, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్కా వారి పల్లి సర్పంచ్ షేక్ మహబూబ్ బాషా, ప్రవీణ్, మౌల తది తరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శనలో పాల్గొన్న తోట శివ సాయి, జెడ్పీటీసీ,

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట సచివాలయం నందు శని వారం కేంద్ర ప్రభుత్వ వి క్సీత్ భారత్ సంకల్ప యాత్ర కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శన కార్యక్రమానికి జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు అన్నీ కూడా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. రైల్వే కోడూరు ఉప సర్పంచ్ తోట శివ సాయి,స్థానిక వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం ఎంపీడీవో జాషువా, ఎంపీటీసీ బండారు మల్లికార్జున, కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య ఆర్డబ్ల్యూసి జేఈ రమేష్, నియోజకవర్గ ఇండస్ట్రియల్ అధికారివారుహౌసింగ్ఇన్స్పెక్టర్కోనేటివెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ సురేష్అగ్రికల్చర్ఆర్టికల్చర్అధికారులుసచివాలయంకన్వీనర్ అంజి, అంగ న్వాడిటీచర్లు ,ఆశ వర్కర్లు, సచి వాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే ఏపీ ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

**- నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్ దొమ్మలపాటి రమేష్ వెల్లడి**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చంద్రబాబుతోనే ప్రజలు,యువత భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని తెలుగుదేశం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ మరియు 34వ వార్డు ఏరియా ఇంచార్జి బొమ్మిశెట్టి పురుషోత్తం అన్నారు.శనివారం మదనపల్లి పట్టణం 34వ వార్డు నందు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పెద్ద ఎత్తున మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు చలపతి నాయుడు పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.మదనపల్లె నియోజకవర్గ ఇంచార్జి దొమ్మల పాటి రమేష్ అదేశాలతో యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,చాణుక్య తేజల ఆధ్వర్యంలో బొమ్మిశెట్టి పురుషోత్తం అధ్యక్షతన ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు అందజేసి అవగాహన కల్పించడం జరిగింద న్నారు. ఇందులో భాగంగా ప్రజ లకు, మహిళలకు తెలుగుదేశం పార్టీ ఇస్తున్న హామీలను, పథకాలను ఇంటికి వెళ్లి వివరి ంచి,వారి కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసి అందజేశారు.అన్నదాత పథకం కింద రాష్ట్రం లోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం,తల్లికి వందనం పథకం కింద వారి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు,మహాశక్తి పథకం కింద 18 ఏళ్లు నిండిన స్త్రీకి,ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు,దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణించే అవకాశం,బీసీలకు రక్షణ చట్టంతెచ్చివారికి అన్నివిధాల అండగా నిలుస్తామని వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ టిడిపి ఇస్తున్న హామీలు ప్రతి ఇంటికి మేలు చేస్తాయన్నారు.అలాగే ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, ఐదేళ్లలోపూర్ టు రిచ్ పేదల ఆదాయం రెట్టింపు, పేదలను సంపన్నులను చేస్తామంటూ ప్రజలకు వివరించారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ప్రతి ఇంటికి తిరిగి రిజిస్ట్రేషన్ చేసి టిడిపి అధికారంలోకి రాగానే ఇచ్చే పథకాలన్నీ అర్హులైన వారు ఆ రిజిస్ట్రేషన్ కార్డు ద్వారా పొందవచ్చని సూచించారు.ఆనంతరం బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూచంద్రబాబు నాయుడు నాయకత్వం లో ప్రజలు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇవ్వడం జరుగుతొందని భరోసా కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.మిని మ్యానిఫెస్టోలోని హామీలపై అవగాహనాకల్పించడంతో పాటు అం డగా ఉంటా మన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,మేకల రెడ్డి శేఖర్ మనోజ్, సురేంద్ర,సురేష్,పసుపులేటి శ్రీనివాసులు తోపాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ మరమ్మతుల నిర్మాణం.. నాణ్యతతో ఉండాలి

**- సిడిపిఓ వి.సునీత**



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ వి.సునీత

**వేంపల్లె మేజర్‌న్యూస్:** అంగన్వాడీ భవనాల మరమ్మతుల నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో కూడినదై ఉండాలని సిడిపిఓ వి.సునీత సూచించారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మన అంగన్వాడీ నాడు-నేడు పథకం ఫేస్2 కింద ఎంపికైన ఆయా అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాలహెచ్ఎంలు,ఐసీడీఎస్ సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ మరియు మరుగుదొడ్లు సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించే విధంగా గోడలపై పెయింట్ తదితర సదుపాయాలు ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. మండల వ్యాప్తంగా దాదాపు 14 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి ఒక్కోక్క వాటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు మంజూరుచేసినట్లువివరించారు. భవనాల మరమ్మతుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు సంబంధించి 7 మంది సభ్యులతో కూడిన అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అలాగే బ్యాంకు నందు ఖాతాలు తెరిచాలని సూచించారు. పనుల సంబంధిత రిజిస్ట్రర్, నగదు ఖాత, చెక్ బుక్స్ లను కలిగి పారదర్శకంగా పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇ లోకేష్, హెచ్ఎం మరియమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారంటీ గురించి ప్రజలకు వివరించాలి

**టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి**



భవిష్యత్తుకు గ్యారెంటీ పై వివరిస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోనిమైలవరం మండలం వేపరాల గ్రామం రాములదేవాలయం దగ్గర క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జులు, ఐటీడీపీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలతో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు భవిషత్తుకు గ్యారంటీ లో భాగంగా మిని మేనిఫెస్టో ప్రకటిం చారు.ఈ మినీ మేనిఫెస్టో లో మహిళ లకు,రైతు లకు, నిరుద్యోగులకు లబ్ది చేకూర్చే విధంగా ఆరు పథకాలను ప్రకటించారు. ప్రకటించిన పథకాలను తెలుగుదేశం నాయకులు జనసేన పార్టీ నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూప్రజలకువివరించితెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఒక కుటుంబానికి ఎంత మేలు జరుగుతుందోఒకహామీ పత్రం(బాండ్) వ్రాసివ్వాలని సూచించారు. బాండ్ పత్రం ఇవ్వడం వలన ప్రజలకు పార్టీ యొక్క చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు.రానున్న రోజుల్లో సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నాయకుడు, కార్యకర్త నిరంతరంసైనికుడిలాపనిచేసిబాబుని ముఖ్య మంత్రిగాచేసుకొనిరాష్ట్రాన్ని,నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలోనడిపేందుకుకృషిచేయా లన్నారు. కార్యక్రమంలోతెలుగుదేశంనాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## నూలివీడు ఉర్దూ హైస్కూల్‌కు పిరాసాహెబ్,ఫాతిమాబీ ట్రస్ట్ ఆర్థిక సాయం

**రాయచోటి , మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో ఏ కొరత వచ్చినా స్కూల్ అభ్యున్నతికి, పేద పిల్లల ఉన్నత చదువులకు, పీరాసాహెబ్, ఫాతిమాబీ ట్రస్ట్ ద్వారా ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ సెక్రటరీ జలాలుద్దీన్ అన్నారు.శనివారం గాలివీడు మండల పరిధిలోని నూరివేడు జడ్పీ హెచ్ స్కూల్ ఉర్దూ పాఠశాలలో రూ.65000/- విలువచేసే ఇనుప గేట్, పాఠశాల బాత్రూం లకు, 5 బ్లాక్ బోర్డులకు మరమ్మతులు చేయించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మున్వ ర్ భాష స్కూల్ సమస్యల నా దృష్టికి తేవడంతో ఈ చిన్న సహకారం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మున్వర్ మాటాడుతూ ఈ ట్రస్ట్ ద్వారా రాయచోటి పట్టణములోని పలు పాఠశాలల కు, భవనాల కొరకు,మరమ్మతులకు, విద్యార్థిని,విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ కొరకు ,కుమ్మర మిట్ట ఏరియా లో తాగునీటి వాటర్ ట్యాంక్ కోసం జరియా ఫౌండేషన్ తో కలిసి కరోనా కష్టకాలంలో ప్రతిరోజు దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమం చేసి ప్రజలమన్ననలుపొందారనిఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మా పాఠశాలకు కూడ తమ సహాయసహకారాలు అందించినందుకు పాఠశాల బృందం తరపున హృదయపూర్వక కృత జ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

ట్రస్ట్ ప్రెసిడెంట్ జలాలుద్దీన్ ,సభ్యులు ,కరిముల్లా రెహ్మానిప్రధానో పాధ్యాయులు యస్ .ఏ.మున్వర్ బాష ఉపాధ్యాయులు గోవిందరెడ్డి,ఫయాస్ బాష ఆఫయాజ్ బాష ,లిల్లి పుష్ప రాణి,ఫాతిమున్నిసా, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సృజనకు సాన వైజ్ఞానిక ప్రదర్శన

**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని డీఈవో శ్రీరామ్ పురుషోత్తం, అన్నారు. శనివారం సాయంత్రం రాయచోటిలోని ఇంటర్ నేషనల్ మెరిట్ స్కూల్ నందు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినూత్నంగా ప్రదర్శించిన సైన్స్ నమూనాలు విద్యార్థుల వినూత్న ఆలోచనలకుఅద్దంపడుతున్నాయన్నారు. విద్యార్థులం దరూ చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఆసక్తినిపెంపొందించుకోవాలన్నారు. వినూత్న ఆలోచ నలతో సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్య అతిథి వైయస్సార్ జిల్లా డీఈఓ రాఘవరెడ్డి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలన్నా, మానవ మనుగడకు సైన్సు ఎంతగానో ఉపయోగ పడు తోందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చడాన్ని విద్యార్థులు అలవాటు చేసుకోవాలన్నారు. ఏపిజె అబ్దుల్ కలాం, సర్ సి వి రామన్, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ తదితర మహోన్నత వ్యక్తులును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం కలాం విజన్ డైరెక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలోసైన్స్‌పట్లఆసక్తిని పెంపొందిం చేందుకు ఈ ప్రాజెక్టుల ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నందు 425 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారన్నారు. న్యాయ నిర్ణయితలు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో అత్యుత్తమ 30 ప్రాజెక్టులను ఎంపిక చేసారన్నారు. సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికతోపాటు ప్రశంసాపత్రాలను కూడా అందజేయడంజరిగిందన్నారు.ఈకార్యక్ర మంలో పిఆర్‌టియుక్రమశిక్షణ సంఘ రాష్ట్ర గౌరవాధ్య క్షుడు శ్రీనివాసరాజు, ప్రధానో పాధ్యా యుడు మడితాటి నరసింహా రెడ్డి, డైట్ లెక్షరర్ శ్రీదేవి, జిల్లా సైన్స్ అధికారి ఓబుల్ రెడ్డి,ఇంటర్ నేషనల్ హైస్కూల్ హెడ్‌మాస్టర్ఇలియా రెడ్డి, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు అదనంగా 50రోజులు



ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఇంజనీర్ రామన్న

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో శనివారం ఏపీడి మధుబాబు, ఏపీఓ అంజనప్ప సూచనల మేరకు మండలంలోని కన్నెమడుగు పంచాయతీలో పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులపై కూలీలకు అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పనులు చేయడానికి మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహం చెపుతున్నట్లు ఉపాధి హామీ ఇంజనీర్ రామన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కరువు దృశ్య వంద రోజుల పని దినాలకు మరో 50 రోజులు అదనంగా ప్రభుత్వం కల్పించిందని ఈ పనులు రైతులు, పశువులు, గొర్రెల కాపరులు కు ఉపయోగకరంగా ఉండే పనులనుచేపట్టాలన్నారు. అదేవిధంగాప్రభుత్వస్థలాలలోమొక్కలునాటి సంరక్షించడం, జీవన ప్రమాణాలు పెరగడంతో బాటు ఆర్థిక వనరులు పెంపొందించుకొనిభవిష్యత్తులోప్రకృతివనాలతోపర్యావరణపరిరక్షణకు ఉపాధిహామీ పనులుదిక్సూచిగానిలిచేలాచూడాలని పిలుపునిచ్చారు.ఆయన వెంట మండల వైకాపాఅధ్యక్షుడురేపనచౌడేశ్వర,టెక్నికల్‌అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి,ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

## – ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి,అధ్యక్షతన ఆరోగ్య సమస్యలు, పరిశుభ్రత,వ్యాధులపట్ల అవగాహన,నివారణ చర్యలు,ప్రభుత్వ వైద్యాశాల,వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కుష్టువ్యాది నివారణాధికారి వేణుగోపాల్ కుష్టు వ్యాధి, లక్షణాలు,నివారణ చర్యలు,జాగ్రత్తలు,వ్యాధిని గుర్తించడం,వ్యాధికి తగిన వైద్య సదుపా యాలు, వైద్యుల లభ్యతపై కూలంకుషంగా అవగాహన కల్పించారు.అలాగే వ్యక్తిగత శుభ్రత,పరిసరాలు పరిశుభ్రత,వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలు,కంటిచూపు సమస్యలు,వాటికి తీసుకోవలసిన ఆహారం,నులిపురుగులనుగుర్తించి వాటికి మందులు ఎలా వాడాలో వివరించారు.క్షయ వ్యాది లక్షణాలు, వ్యాధిని గుర్తించడం మందుల లభ్యత,వైద్య సదుపాయాలు నివారణ గురించి అవగాహనా కల్పించడం జరిగింది.వైద్య సిబ్బంది లక్ష్మి,రుక్మిణి విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు.అలాగే సూచనలు, జాగ్రత్తలు, ఆహారం గురించి తెలిపారు.అనంతరం ఎన్ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సేగు రెడ్డిప్ప రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య జాగ్రతలు వర్షా కాలలంలో, దోమలు,చలి,ఇతర ఇబ్బందులకు తీసుకో వలిసిన జాగ్రత్తలు తెలపారు.సీనియర్ అధ్యా పకురాలు శివపార్వతిదేవి విద్యార్థినుల వ్యక్తిగత సమస్యలు, అలవాట్లు,ఆరోగ్యానికి సూచ నలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఅద్యాపకులు శ్రీదేవి, సతీష్ కుమార్ రెడ్డి,శ్రీనివాసులు, రమణ, గంగయ్య, సుదాకర్, నాయుడు, షాదియా, చంద్రకళ, విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

# బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారేంటి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలంలోని లోమడ రామగిరి గ్రామంలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,వారి కష్టాలను తెలుసుకుంటు, వైకాపా రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ని గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి తనయుడు , మారెడ్డి రామ్ రెడ్డి,పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు బుగ్గయ్య చౌదరి ,సింహాద్రిపురం మండల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి, సీనియర్ నాయకుడు రఘునాథరెడ్డి క్లస్టర్ ఇంచార్జి చంద్రశేఖరరెడ్డి, యూనిట్ ఇంచార్జి ప్రకాష్ రెడ్డి బూత్ ఇంచార్జి సుబ్బారెడ్డి లోమడ నాయకులు ప్రసాద్ రెడ్డి, పుల్లారెడ్డి (బాబు) ధనుంజయ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీస్సులతో జనసేన,టిడిపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

## – జనసేన పార్టీ నాయకులు గంగారపు రామదాస్ చౌదరి– చైతన్య సర్వీసెస్ సొసైటీలో అన్నదానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అందరి ఆశీస్సులతో జనసేన,టిడిపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కావాలని,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మైత్రి బంధం చిరకాలం నిలవాలని జనసేన పార్టీ రాయలసీమకో–కన్వీనర్‌గంగారపు రాందాస్ చౌదరి ఆకాంక్షించారు. శనివారం మదనపల్లె దేవత నగర్ చైతన్య సర్వీసెస్ సొసైటీ నందు అనాథ బాలలకు,వృద్దులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలగాలని,టిడిపి జనసేన మైత్రి బంధం చిరకాలం కొనసాగాలని ఆకాంక్షిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వివరించారు.చిన్నారులు భవిష్యత్తు కోసం జనసేన, టిడిపి ప్రభుత్వం ఏర్పాటయిన వెంటనే మరిన్ని ప్రభుత్వం పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రదాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్, దామోదర్, జనసేనపార్టీ నాయకులు జనార్ధన్,నరేష్, జాఫర్, కుమార్ చైతన్య సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

# మగపిల్లలతో సమానంగా ఆడ పిల్లలను పెంచాలి

## – ఎంపిడిఓ ఎస్.దివిజ

**వేంపల్లె మేజర్ న్యూస్:** మగపిల్లవాడే ముఖ్యమని, ఆడపిల్లలను తక్కువ చేసి పెంచరాదని, మగపిల్లలతో సమానంగా ఆడ పిల్లలను పెంచాలని వేంపల్లె ఎంపిడిఓ ఎస్.దివిజ తల్లిదండ్రులకు సూచించారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళలు మరియు బాలికలపై హింసకు వ్యతిరేక జాతీయ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 18 ఏళ్లు నిండకుండా ఆడపిల్లలకు వివాహం చేయరాదని, ఆడపిల్లలను చదివించాలనే నినాదాలతో స్వయం సహాయక సభ్యులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి రంగంలో ఆడ పిల్లలు దుసుకుపోవాలని, అలా జరగాలంటే వారిని చక్కగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వర్ణలత, సిబ్బంది, మహిళ సమాఖ్య సభ్యులు, వెలుగు సిసిలు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు అత్యంత ఘనంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ పి .నారాయణ రెడ్డి గారి అధ్యక్షన జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు మున్సిపల్ కమిషనర్ వై రంగస్వామిమరియు మైదుకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు హాజరు కావడం జరిగింది.ప్రిన్సిపాల్ తన తొలి పలుకుల ఉపన్యాసంలో కళాశాల పురోగతిని గురించి వివరించారు. కళాశాలలో చక్కటి తరగతి గదులు, ప్రయోగశాలలు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు కలిగి ఉండటం తో పాటు ఐదు ఎకరాల సువిశాల క్రీడా మైదానం కలిగినటువంటి కళాశాల, ముఖ్యంగా ఉత్తమ ఉపాధ్యాయ బృందం కలిగి ఉండటం కళా శాలకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని తెలియజేశారు. గత విద్యా సంవత్సరము నందు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి కళాశాల యొక్క ప్రగతిని జిల్లా స్థాయిలో సాధించడం జరిగినదని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ మైదుకూరు శ్రీ వై రంగస్వామి మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని చక్కటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మీరు చేరటం మీ అదృష్టమని చదువుతోపాటు ఆటపాటలతో అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థుల భవిష్యత్తును స్వీయ గాత్రం తో విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి విద్యార్థులను ఉత్సాహాన్ని నింపారు.ఏపీఎస్ఆర్టీసీ మైదుకూరు డిపో మేనేజర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని కలిగి ఉన్నతంగా రాణించాలని తన జీవితంలో జరిగిన ఆటుపోట్లను విద్యార్థులకు ఉదహరిస్తూ లక్ష సాధనంగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సీనియర్ లెక్చరర్ రాధా రామ్ మాట్లాడుతూ విద్యార్థి లక్ష్యసాధనలో వెన్ను తిరగక ముందుకు సాగాలని తెలుపుతూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థుల చే సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు అన్నదానం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పరమశివునికి అత్యంత ప్రీతికరమైన మాసంకార్తీక మాసం పురస్కరించుకొని పులివెందుల లోని స్థానిక మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు అయ్యప్ప మాల, శివ మాలధారణ చేసిన భక్తులకు మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ సొంత నిధులతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , సింగిల్ విండో ఈశ్వరయ్య చేతుల మీదుగా స్వాములకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక మాసంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచిదని, మరి ముఖ్యంగా మాల ధారణ ధరించిన వారికి అన్నప్రసాదాలను అందించేందుకు భగవంతుని ఆశీస్సులతో ఇటువంటి పుణ్యకార్యం చేయడం వలన చాలా సంతోషాన్ని కలిగించడం జరుగు తుందని అన్నారు. కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు యర్వా వెంకట్ సుబ్బయ్య, రసూల్, కోడి రమణ, పార్నపల్లి కిషోర్,చంద్రమౌళి,డానియల్ బాబు,దాసరి చంద్రమౌళివేణు యాదవ్ , నాగరాజు ,ప్రశాంత్, రాజా తదితరులు పాల్గొన్నారు




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# పులివెందులలో గెలిచే సత్తా టిడిపికి ఉందా?

### పులివెందుల అభివృద్ధి పనులు నీ కంటికి కనిపించలేదా - చట్టానికి ఎవరు చుట్టాలు కాదు
### బుగ్గయ్య నోరు అదుపులో పెట్టుకోవయ్యా - వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్ రెడ్డి

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులు మీకు కంటికి కనిపించలేదా, పులివెందులలో గెలిచే సత్తా టిడిపికి ఉందా, చట్టానికి ఎవరు చుట్టాలు కాదు బుగ్గయ్య నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వైకాపా విద్యార్థి విభాగ అధ్యక్షుడు పోరెడ్డి జశ్వంత్ రెడ్డి, మహేంద్ర, అర్జున్ రెడ్డి, స్వర్ణకారుల సంఘ ఉపాధ్యక్షుడు కిరణ్ లు టిడిపి నాయకుల పై మండి పడ్డారు.శనివారం పట్టణంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీటెక్ రవిని అక్రమ అరెస్టులు ఎవరు చేయలేదని పోలీసులపై దాడి చేసిన అరెస్టు చేయడం జరిగిందని చట్టం తన పనులు తాను చేసుకుంటూ పోతుందని వారన్నారు. అభివృద్ధి విషయంలో పులివె ందులలో జరుగుతున్న అభివృద్ధి పనులు నీకు కనిపించలేదని వారు ప్రశ్నించారు. మెడికల్‌కాలేజ్ ,శిల్పారామం, ఆర్టికల్చర్ అగ్రికల్చర్ కళాశాలలు, స్వామి నారాయణ విద్యాపీఠం, ఆదిత్య బిర్లా రింగ్ రోడ్ లో మినీసెక్రటేరియట్ ఇందిరమ్మ రాణి తోపు ఇలా చెప్పుకు ంటూ పోతే పులివెందుల లో జరిగిన అభివృద్ధి పనులు చూసేం దుకే ఒకరోజు పైన పడు తుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఉనికి కాపాడుకు నేందుకే టిడిపినాయకులువైకాపావారిపై లేనిపోని ఆరో పణలుచేస్తున్నారన్నారు. జరగబోయే ఎన్ని కలలో తెలుగుదేశం పార్టీకి నియోజక వర్గ ప్రజలు ప్రజలే బుద్ధి చెబుతారు అన్నారు. బెట్టింగ్లకు పాల్పడు తున్న వ్యక్తిని ఎలా ప్రజలు గెలిపిస్తారు అని వారు ప్రశ్నించారు. సీఎం జగన్ పైన అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకుండే ప్రసక్తే లేదన్నారు. టిడిపి పరిశీలకుడు బుగ్గయ్య చౌదరి మతిస్థిమితం లేక మాట్లాడుతున్నారు అని అర్థమవుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

# స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాటం చేస్తాం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక భావన జూనియర్ కాలేజ్ లో ఫీడల్ కాస్ట్రో వర్ధంతి సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూఫీడల్ కాస్ట్రో విప్లవం అంటే కొందరికి ఉలికిపాటుమరికొందరికి కలవరపాటు..కానీ చిన్నదేశం క్యూబాకి అది ఉగ్గుపాలు వంటిదిఅందుకే అగ్రరాజ్యానికి పక్కలో బల్లెంలా మారిపోయింది.విప్లవమంటే ప్రజలకు ఉపశమనం అనివిప్లవమంటే సామాన్యుడి సమస్యలు తీర్చేదనివిప్లవమంటే వ్యవస్థను మార్చి ఉన్నతంగా తీర్చిదిద్దేదనివిప్లవమంటే కొందరి పెత్తనాన్ని తొలగించి అందరికీ అవకాశాలు కల్పించేదనిఅనుసరించి..ఆచరించి..ఆదర్శంగా నిలిచిప్రపంచానికి ఓ గుణపాఠంగా మలచినక్యూబా ఉద్యమ నిర్మాత..సామాన్య జనాల స్ఫూర్తి ప్రదాత వర్ధంతి జోహార్లు ఫిడెల్ కాస్ట్రో అని అన్నారు, ఫెడల్ కాస్త్రో స్ఫూర్తితో కడప ఉక్కు కర్మ గారం కోసం ప్రతి విద్యార్థి పోరాటం చేయటానికి కదలాలి అన్నారుడివైఎఫ్ఐజిల్లాఉపాధ్యక్షులుడేవిడ్‌రాజ్‌ప్రదీప్ విద్యార్థులు పాల్గొన్నారు.


సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# చిరుధాన్యాల సాగులో మెలకువలు

### మిల్లెట్ చాక్లెట్ తయారీలో శిక్షణ..




**కడప మేజర్‌న్యూస్ :** పంట సాగులో సస్యరక్షణలు పాటిస్తే చిరుధాన్యాల సాగులో కూడా మంచి దిగుబడులు సాధించవచ్చునని పులివెందుల వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి ప్రత్యూష పేర్కొన్నారు, అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం -2023 గాను ఊటుకూరులోని ఏరువాక కేంద్రం లో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వ్యవసాయ యాజమాన్య సాంకేతిక ఆత్మ కడప సహకారంతో వారం రోజులు పాటు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి, అందులో భాగంగా శనివారం మిల్లెట్ చాక్లెట్స్ తయారీ విధా నాన్ని తెలియజేశారు, ఈ సందర్భంగా డాక్టర్ ప్రత్యూష చిరుధాన్యాల సాగులో మెలకువలను వివరిం చారు, రాగి పంట సాగులో వకుళ, తిరుమల రకాలు మంచి దిగుబడులను ఇస్తాయన్నారుఇంద్రావతి రాగి పంట రకంలో క్యాల్షియం ఐరన్ జింక్ పోషకాహాలు ఎక్కువగా ఉంటాయన్నారు, గరుడ రకం కొర్ర పంట సాగు ఖరీఫ్ లో 60 రోజుల్లోనే పంటకోతకు రావడం వల్ల రబీలో శనగ పంట సాగు చేసుకోవచ్చన్నారు, ఏరువాక కేంద్రం విస్తీర్ణ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ రామలక్ష్మి దేవి ఈ శిక్షణా కార్యక్రమానికి ట్రైనింగ్ కోఆర్డినేటర్‌గావ్యవహరించారు,ఏరువాక కేం ద్రం కోఆర్డినేటర్‌డాక్టర్‌టి.మురళీకృష్ణ,డిపిడిఆత్మ,పి. పద్మ లత, యువమహిళఅభ్యుదయరైతులు పాల్గొన్నారు..



# లంకమల అభయారణ్యంలో కూంబింగ్ నిర్వహించిన ట్రైనీ ఐఎఫ్ఎస్ శుభం

**సిద్దవటం మేజర్ న్యూస్ :** లంకమల అభయారణ్యంలో ట్రైనీ ఐఎఫ్ఎస్ శుభం శనివారం కూంబింగ్ నిర్వహించినట్లు సిద్ధవటం రేంజర్‌కళావతితెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్ధవటం, బద్వేలు రేంజ్ లోని సరిహద్దులలో సమస్యాత్మక ప్రదేశాలు తనికి చేయడం జరిగిందన్నారు. ఈ కూంబింగ్ లో సిద్దవటం రేంజ్ లోని గొల్లపల్లి ఉప అటవీ క్షేత్ర అధికారి ఓబులేసు, బద్వేలు ఉప అటవీ క్షేత్ర అధికారివేంకటశేషయ్య, రోళ్ల బొడు బీటుఅధికారివిశ్వనాథ్, కొత్త చేరువు బీటుఅధికారిరాజేశేఖర్ రెడ్డి, బద్వేలు బీటుఅధికారిసువర్ణ కుమార్, ప్రొటెక్షన్ వాచెర్లు కలిసి సమస్యాత్మక ప్రదేశాలు తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఎక్కడా స్మగ్లింగ్ ఆనవాళ్లు కనిపించలేదని ఆమె తెలిపారు..



# విజయవాడలో జరిగే కార్మిక రైతు మహా ధర్నాను జయప్రదం చేయండి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఈ నెల 27,'28 తేదీలలో విజయ వాడలో కార్మిక ,రైతు సంఘాల తో కేంద్ర ప్రభుత్వ విధానాలపై చేపడు తున్నమ హాధర్నాను ప్రతిఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిపిడుగు మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ పిలుపునిచ్చారు.కడప జిల్లా పోరుమామిళ్ళలో మీడియాసమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుక వచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నద న్నారు.మోడీప్రభుత్వం దేశములో ప్రైవేటీకరణ విధా నాలకు కొనసాగిస్తూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతూ దేశ కార్మిక వర్గాన్ని ప్రశ్నించే గొంతుకుల ను అణచివేయాలనివారిపై దేశద్రో హులు పేరుతో తప్పుడు కేసులుపెట్టి,కార్మికవర్గంపైదాడిచేస్తున్నారన్నారు.కేంద్ర ప్రభు త్వంపైదేశ వ్యాప్తం గా ఈనెల 27,28వ తేదీన జరిగే మహా ధర్నాను జయప్రదం చేయ వలసిందిగా కార్మిక సంఘం లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలోఏఐటీయూసీనాయకులుకేశవ,పీరయ్య, వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళకు రక్త దానం

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



హాస్పిటల్‌లో రక్తదానం చేస్తున్న అహ్మద్ హుస్సేన్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలోని తాతిరెడ్డి రామలింగ రెడ్డి హాస్పిటల్ నందు చికిత్స పొంధుతున్న అంజలి అనే గర్భిణీ మహిళ కు ం పాజిటివ్ రక్తం అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మెన్ మోరే.లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి...ఫౌండేషన్ సభ్యుడు యస్.అహమద్ హుస్సేన్ చేత ం పాజిటివ్‌రక్తాన్నితాతిరెడ్డీ రామలింగ రెడ్డి హాస్పిటల్ నందు రక్తదానం చేయించారు.ఈ కార్యక్రమంలో ఫౌం డేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.రక్త దాత అయి నటువంటి యస్.అహమద్ హుస్సేన్, ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావుకి పత్యేక ధన్యవాదాలు తెలిపారుసంప్రదించవలసిన నంబర్లు8297253484

# మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్‌కి అభినందనలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేటు అవుట్ గేటులను తిరిగి పాత పద్ధతిలో కొన సాగించడానికి మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఒప్పు కున్నారు. అయితే అన్ని డిపోలకు సర్క్యులర్లను పంపి డిసెంబర్ నెల ఒకటో తారీకు నుండి పునరుద్ధరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్ గార్లు మాట్లాడుతూ పాదాచారులకు ఆర్టీసీ సిబ్బందికి ఇబ్బంది కలగకుండా స్పందించిన డిపో మేనేజర్ వారికి అభినందనలు తెలియజేస్తూ డిపో మేనేజర్ తెలిపిన విధంగా డిసెంబర్ నెల ఒకటో తారీకు నుండి పునరుద్ధరించలేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# నేడు రాజంపేటలో బ్యాడ్మింటన్ జట్ల ఎంపికలు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉమ్మడి వైఎస్సార్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జట్లను ఎంపిక ఈనెల 26న చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆకేపాటి శంకర్ రెడ్డి, కార్యదర్శి సుధాకర్ రావు, జిల్లా సెలక్షన్ కమిటీ కన్వీనర్ వై. నందకిషోర్ గౌడ తెలిపారు. సెలక్షన్ కోసం వచ్చే క్రీడా కారులు వైట్ అండ్ వైట్ దుస్తులు వేసుకొని రావాలి అన్నారు.

# ఉపాధ్యాయుడు గోపీనాథ్ పై కఠినచర్యలు తీసుకోవాలి

## – ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మాధవ్ డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలో ఉన్న జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అక్కడే విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు గోపీనాథ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని,అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మాధవ్ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక బీ.టి.కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోపీనాథ్ అనే ఉపాధ్యాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నాడని,ఈ క్రమం లోనే అక్కడే చదువు తున్నటువంటి విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపించారు.అదేవిధంగా గతంలో కూడా ఇతను పనిచేసినటువంటి కలికిరి మండల ం,కలకడలో ఇదే తరహాలో అక్కడ చదువుతు న్నటువంటి విద్యార్థిలని కూడా లైంగిక వేధింపులకు పాల్పడి ఆ క్రమంలోనే సస్పెండ్ కూడా అయ్యార న్నారు.అయినా కూడా ఇతనికి ఏ మాత్రం బుద్ధి రాలేదని,ఇలాంటి వారి వల్ల ఎంతోమంది విద్యా ర్థులు లైంగిక వేధింపులకు గురై బయటికి చెప్పుకోలేక ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి ఇలాంటి వారిపైన వెంటనే దిశ చట్టం కింద ఫోక్సో కేసు నమోదు చేసి వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.అలా చేయకపోతే విద్యార్థులు,విద్యార్థి సంఘాలను కలుపుకొని అతనిపై చర్యలు తీసుకునేవరకు పోరాడుతామని ఉన్నతాధికారులను హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్,సహాయ కార్యదర్శి కమలాకర్, నాయకులు వాసు,పృథ్వి, మౌలా,శ్రీపతి,గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అనుమతి లేని కట్టడాలు తొలగిస్తారా లేక అడ్డుకోమంటారా

## – సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



**మదనపల్లె మేజర్‌న్యూస్:** మదనపల్లె మున్సిపల్ పరిధిలో అనుమతి లేని కట్టడాలు తొలగిస్తారా లేక అడ్డుకోమంటారా అని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ప్రశ్నించారు. మదనపల్లె పట్టణంలో అక్రమ నిర్మాణాలు తొలగించాలని శనివారం మున్సిపల్ కమిషనర్ కు మదనపల్లె టిపిఎస్ జగదీశ్వర్ రెడ్డి ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో సామాన్యులు అనుమతి లేని గృహ నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిసిన మరుక్షణం సచి వాలయం సిబ్బంది నుంచి మున్సిపల్ అధికారుల వరకు వాలిపోయి నానా యాగి చేసి తొలగించే వరకు వదిలిపెట్టరని అలాంటిది చౌడేశ్వరి కళ్యాణ మండపం పక్కన ఎలాంటి అనుమతులు లేకుండానే పిల్లర్లు వేసి భారీ భవన నిర్మాణం జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నిర్మాణం చేస్తున్న నరసింహారెడ్డి ఎమ్మెల్యే చెప్పాడు, అధికారులు అండగా ఉన్నారు నన్ను ఎవరు ఏమి చేయలేరు, అందుకే అధికారులు ఇటువైపు రాలేరని బాహాటంగా ప్రచారం చేస్తున్నాడని అయినా అధికారులు స్పందించలేదంటే అధికారులు ఎమ్మెల్యే అను చరులుగా మారిపోయారా అని ప్రశ్నించారు. గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమంలో అమ్మచెరువు మిట్టలో అనుమతులు లేవనే పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టించిన మదనపల్లె శాసన సభ్యులు నవాజ్ బాష కు రింగ్ రోడ్డు లో నరసింహారెడ్డి చేస్తున్న అనుమతులు లేని నిర్మాణం ఎలా సక్రమమో వివరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. స్పందించిన టిపిఎస్ టిపిఎస్ జగదీశ్వర్ రెడ్డి నరసింహారెడ్డి కి నోటీసులు అందజేశామనీ, స్పందించకపోతే కూల్చివేత నోటీసులు అందజేస్తామని తెలిపారు.

# పార్నపల్లి గ్రామంలో అయ్యప్ప మండల పూజా కార్యక్రమం



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో శనివారం అయ్యప్ప మండల పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య గురుస్వామి అప్ప స్వామి దేవాలయం సిద్దిపేట రాజు గురుస్వామి ఈ మండల పూజకు రావడం ఆయన ఈ మండల పూజలో త్రంత్రీ పూజ నిర్వహించడం గొప్ప విశేషం అని అన్నారు. అలాగే పార్నపల్లి గురు స్వామి వెంకట్ రెడ్డి, పులివెందుల గురుస్వామి వెంకటరామిరెడ్డి, అంబకపల్లి గురుస్వామి శ్రీనివాసులు రెడ్డి, వీరి ఆధ్వర్యంలో మం డలం పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం సహస్ర నామార్చనం తదితర పూజా కార్యక్రమాలను తాంత్రిక రాధన పద్దతిలో నిర్వహించారు. అలాగే అయ్యప్ప భజన పాటలతో అయ్యప్ప స్వామి ఆహ్లాదపడేలా నిర్వహించారు. అయ్యప్ప స్వామి మండల పూజలో అన్నదాన కార్యక్రమానికి పార్నపల్లి గ్రామానికి చెందిన మణికంఠ ఫర్టిలైజర్స్ వారు యంగమ నాయుడు అన్నదాన కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఆయనను వెంకట్ రెడ్డి గురుస్వామి యంగమ నాయుడు దంపతులకు శాలువా కప్పి సత్కరిం చారు.అలాగే అయ్యప్ప స్వామి లడ్డు ప్రసాదాన్ని 30 వేల రూపాయలతో పులివెందుల నివాసి అయిన సుంకేసుల ఆదిశేషులు స్వామి కైవసం చేసుకు న్నారు. సుంకేసుల ఆదిశేషులు స్వామిని గురు స్వా ములు శాలువా కప్పి సత్కరించారు.ఈ ప్రసాదాన్ని పులివెందుల అయ్యప్ప స్వామి సన్నిధిలో అయ్యప్ప స్వాములకు పంచి పెడతానని సుంకేసుల ఆదిశేషులుస్వామి అన్నారు. అలాగే పార్నపల్లి గ్రామం లో గ్రామోత్సవం నిర్వహించారు.ఈ గ్రామోత్సవంలో కన్నె స్వాములు కలశాలతో ఆ గ్రామంలో గ్రామో త్సవాల్లో పాలొ న్నారు ఈ గ్రామోత్సవానికి కేరళ వాయిద్యాలు భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే కోలాట కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆ గ్రామ భక్తులు చుట్టుపక్కల గ్రామ భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ళ నిర్మాణాలను శరవేగంగా పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు – వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి సమీక్ష సమావేశం

కడప, **మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.శనివారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫిరెన్సు ద్వారా... వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర ,పరిశ్రమలు,భూ రీ సర్వే, నేషనల్ హైవేస్ లాండ్ ఆక్విజేషన్, వ్యవసాయం,హౌసింగ్,యుజి ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ తదితర అంశాల్లో.. ఇప్పటి వరకు సాధించిన పురోగతి మొదలైన అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, వివిధ శాఖల కార్య దర్శుల తో కలిసి సమీక్ష చేశారు. ఈ కార్యక్రమనికి కలెక్టరేట్లోని వీసీ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు... జేసీ గణేష్ కుమార్ అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్,డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డిఆర్వో గంగాధర్ గౌడ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా విసి ద్వారా.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రారంబించిన వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర లో బాగంగా 17 పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.పరిశ్రమలు అభివృద్ధిపై కృషి చేయాలన్నారు.భూ రీ సర్వే ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు మెగా కన్స్ట్రక్షన్ డ్రైవ్ నిర్వహించి శరవేగంగా పూర్తిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలనే లక్ష్యం మేరకు అధికారులు నిబద్ధత, బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. ఇంకా వివిధ ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చీఫ్ సెక్రటరీ జిల్లాల కలెక్టర్ లు, జెసిలు, జిల్లా అధికారులతో సమీక్షించారు.సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సూచనలు, ఆదేశాల మేరకు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు.. ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ, భూ రికార్డుల స్వచ్ఛీకరణ పనులను అన్ని జిల్లాల్లో వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ కోసం చేపడుతున్న భూ సేకరణ, పరిహారం ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.మండలాల వారీగా వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించాలని జెడ్పి సీఈఓ, డిపిఓలను ఆదేశించారు. పాల వెల్లువ లోన్ వంటి అంశాలపై డిఆర్డిఏ చొరవ చూపించాలని ఆదేశించారు.



# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## ప్రజాస్వామ్య దేశం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం అందరికీ సమాన స్వేచ్ఛ శ్రీ బాల శివ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్

**మైదుకూరు మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య దేశం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం అందరికీ సమాన స్వేచ్ఛ శ్రీ బాల శివ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్మైదుకూరు లోని వనిపెట్ రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ బి సురేష్ బాబు ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, ఎకనామిక్స్ లెక్చరర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆమె పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందించిన తదుపరి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు 1950 జనవరి 26న అని అందరికీ విదితమే అన్నారు. అందుకే 1950 జనవరి 26 న గణతంత్ర దినోత్సవం జరుపు కొంటున్నా మన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత ప్రజలమైన మనము భారత దేశానికి సర్వసప్తక స్వామివాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించు కోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందించే ఆలోచన భావ ప్రకటన విశ్వాసం ధర్మం ఆదరణలో స్వాతంత్రం చేకూర్చ డానికి వారందరిలో వ్యక్తిగత గౌరవాన్ని జాతి ఐక్య తను అఖండతను సురక్షిస్తూ శోభాకృత్వాన్ని పెంపొం దించడానికి సత్యాన్నిషా పూర్వకంగా తీర్మానించుకుని నవంబర్ 26 1949న మన భారత రాజ్యాంగ పరిషత్తు పరిగ్రహించి శాసనంగా రూపొదిద్దుకున్నది అని రాజ్యాంగ దినోత్సవం ప్రతి కార్యాలయం, విద్యా సంస్థ ల్లో రాజ్యాంగ పీఠిక (ప్రీయాంబుల్) ఆరోజును పురస్కరించుకుని జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో, సంస్థల్లో, విద్యా సంస్థ ల్లో రాజ్యాంగ పీఠిక చదవాలని 1949 నవంబర్ 26 న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడిన రోజును పురస్కరించుకుని ఆమేరకు భారత ప్రభు త్వం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. భారతదేశానికి స్వాత ంత్ర్యం 1947 ఆగస్ట్ 15న మన దేశానికి వచ్చినా, తదుపరి రోజుల్లో మన దేశానికి విడిగా రాజ్యాంగం ఉండాలనే రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజా స్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్నిరూపొందించడానికిరెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు రెండేళ్లకు పైనే సమయం పట్టింది.ప్రపంచంలోనేఅతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తించ బడిందన్నారు.ఆ అనవాయితీ 2015లో మొదలై, ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని, రాజ్యాంగం గొప్పద నాన్ని తెలిపే ప్రసంగాలు, ఉపన్యాసాలు, వ్యాసరచన లాంటికార్యక్రమాలనుప్రభుత్వకార్యాలయాల్లో నిర్వహి ంచాలని సూచించిందన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని "సంవిధాన్‌దివస్"గాపేర్కొనడం జరుగు తుంద న్నారు.కళాశాల ఉపాధ్యాయ బృందం ప్రసాద్ రెడ్డి ,విజయ్ కుమార్,శేఖర్, మహబూబ్ బాషా, సురేంద్ర, గంగులయ్య, నవీన్ పాల్గొనడం జరిగింది.

# గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలోని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో గాంధీనగర్ సచివాలయం పరిధిలో మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఈగ యద్ధారెడ్డి, వార్డు కౌన్సిలర్భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి వారి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా విచ్చేసి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజల తో మమేకమై వారికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు ఈ సందర్భంగా స్థానికులు కరెంటు మీటర్ కోసం ఎన్ఓసి సర్టిఫికెట్ పొందేందుకు చాలా ఇబ్బందులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవచ్చారు ముందుగానే నిర్మించిన ఇంటి పైభాగానికి కరెంటు మీటర్ కోసం కూడా ఎన్ఓసి కావాలని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు ఈ సమస్య మీద ఎమ్మెల్యే ఆర్డీవో గారితో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు అవార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి రోడ్డు సమస్యలు తీసుకుని రాక అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి త్వరలో ఈ వార్డుకు రోడ్డు వేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు యద్ధారెడ్డి పోల్ రెడ్డి డాక్టర్ శీను, ఎస్సీ ఎస్టీ మార్టిన్ నెంబనారాయణ కౌన్సిలర్ సరికాల మౌలాలి కృష్ణ కరిముల్లా, వార్డ్ఇంచార్జ్ శ్రీరాములు, అంజి చెన్న కృష్ణారెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి గోపిరెడ్డి స్కూల్ కస్పాండెంట్ బ్రహ్మారెడ్డి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# తృటిలో తప్పిన ప్రమాదం

## ఊపిరి పీల్చుకున్న బస్సు ప్రయాణికులు



**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం సమీపాన హైవేపై అర్ధ రాత్రి రోడ్డు ప్రమాదం.జరిగింది కర్నూల్ జిల్లా కోవెల కుంట్లనుంచి తిరుపతి కివెళుతున్న బస్సు ఎదురుగా వస్తున్న లారీ డీ.కొన్నాయి బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు..ఉన్నారు ఈ ప్రమాదం లో ఒక్క మహిళ,మరోప్రయాణికునికిస్వల్పగాయాలు.అయినాయి ప్రమాద సమయంలో రోడ్డు కిరువైపులా కిలోమీటరు మేరట్రాఫిక్ స్తంభించిపోయింది ఈవిషయం తెలుసు కున్న పుల్లంపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్, అంతరాయం లేకుండా చేశారు గాయపడిన వారిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.



# 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో డిసెంబర్ 15,16,17 తేదీలలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడియస్ యు రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని %్ణుఖాఖ% రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న పిలుపునిచ్చారు.జమ్మలమడుగు పట్టణంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటఐ కళాశాలలో పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగామాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. కేజీ టు పీజీ విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచకుండా పేద విద్యార్థులకు ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయకుండా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని,మోదీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో విద్యా రంగాన్ని కాషాయికరణ, కార్పొరేటికరణ, కేంద్రికరణ చేస్తుందని దుయ్య బట్టారు.మనువాద భావాజాలాన్ని ఎక్కించడానికి కేంద్రం చూస్తుందని, దానికి అనుగుణంగానే డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం, భగత్ సింగ్ చరిత్ర, పీరియాడిక్ టేబుల్ వంటి పాఠ్యంశాలను తొలగిస్తున్నారని అన్నారు. శాస్త్రీయ విద్యాసాధనకోసం,దోపిడీ, పీడన లేని సమాజం కోసం ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోపిడియస్‌యు జిల్లా నాయకుడు శ్రీనాథ్, జమ్మలమడుగు నాయకులు శ్రీను, గిరిధర్, సోమశేఖర్, నరసింహ, చరణ్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సోదరులందరూ బిజెపిని బలపరచాలి

## హిందూ మత నాయకులు డాక్టర్ బాలశివ యోగేంద్ర మహారాజ్ స్వామి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** కార్తీక మాసం శనిత్ర యోధసి రోజున ఆధ్యాత్మిక తత్వవేత్త హిందూ మత నాయకులు మైదుకూరు డాక్టర్ బాలశివ యోగేంద్ర మహారాజ్ స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హిందూ జాతి ఒకటేనని అందులో కులాలను విభజించి ఓట్లు చీల్చి పబ్బం గడుపు కొనుచున్న పార్టీలను నమ్మకుండా సమైక్య వసుదైక కుటుంబం అని నమ్మే భారతీయ జనతా పార్టీ బల పరచి తెలంగాణలో జరిగే ఎలక్షన్లలో హిందూ సోదర సోదరీమణులు కులమతాలకు అతీతంగా హిందూ బంధువులందరూ సమైక్యంగా భారతీయ జనతా పార్టీని ఎలక్షన్లలో ఓట్లేసి గెలిపించాలని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ స్వామి పిలుపునివ్వడం జరిగింది.

# కృష్ణారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన పంజం వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ

**రైల్వేకోడూరుమేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట మిట్టమీదపల్లెగ్రామంకృష్ణారెడ్డి శనివారం తెల్లవారుజామున అకస్మాత్తుగా స్వర్గస్తులైనారు .ఆయన భౌతికాయానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులకుప్రగాఢసానుభూతిని నీటి సంఘం అధ్యక్షులు పంజం వేణు గోపాల్ రెడ్డి జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర తెలియజేశారు. ఆయనగత కొన్ని నెలలుగా అనారోగ్యం వల్ల బాధపడుతూ, అకస్మికంగా మృతి చెందారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు తెలిపారు.



# కార్తీక పౌర్ణమి పున్నమి నోము ఏ రోజు చేసుకోవాలి....?



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈ ఏడాది అధిక మాసం కారణంగా.. పండగ తిథులన్నీ రెండు రోజులు విస్తరించి ఉంటున్న సంగతి తెలిసిందే.ఇదే విధంగా కార్తిక పౌర్ణమి కూడా రెండు రోజుల్లో వచ్చింది. నవంబర్ 26, 27 తేదీల్లో ఈ పౌర్ణమి ఘడియలు ఉన్నాయి.దీంతో.. అత్యంత పవిత్రమైన కార్తిక పౌర్ణమి పండుగను ఏ రోజున నిర్వహించుకోవాలా..? అని భక్తులు సందిగ్ధంలో పడిపోయారు. కావున పండితులు దృక్ పంచాంగం ప్రకారం పౌర్ణమి తిథి నవంబర్ 26వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటల 53 నిమిషాలకు ప్రారంభమవుతుంది.మరుసటి రోజు అంటే.. నవంబర్ 27న సోమవారం మధ్యాహ్నం 02:45 గంటలకు ముగుస్తుంది. అయితే.. కార్తిక పౌర్ణమి అంటే ఆ రోజున చేయాల్సిన అతిముఖ్యమైన పని దీపం వెలిగించడం. ఆ దీపం వెలిగించడం ద్వారా.. జీవితంలోకి కొత్త కాంతిని ఆహ్వానిస్తారు. ఈ పని రాత్రివేళల్లో మాత్రమే చేస్తారు.దీపం వెలిగిస్తున్నప్పుడు పౌర్ణమి ఘడియలతోపాటు కృత్తిక నక్షత్రం ఉండాలి. ఇలా చూసుకున్నప్పుడు 26వ తేదీన ఆదివారం మాత్రమే ఈ ఘడియలు ఉన్నాయి. అందువల్ల ఆ రోజునే (ఆదివారం 26-22-2023 ) జరుపుకోవాలని పండితులు సూచిస్తున్నారు.



# ప్రజా వినియోగిత సేవలపై వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలి




- ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలి
- పర్మినెంట్ లోక్ అదాలత్ తీర్పు..సుప్రీంకోర్టుఇచ్చే తీర్పుతో సమానం
- ఒక్క రూపాయి ఖర్చులేని సత్వర న్యాయ పరిష్కారం కోసం "పర్మనెంట్ లోక్ అదాలత్"

**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. శ్రీదేవి, పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు కాంప్లెక్స్ నందలి న్యాయసేవా సదన్ నందు .. "శాశ్విత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో.. చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. శ్రీదేవి, పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై.. వివిధ శాఖల జిల్లా అధికారులకు అవగాహన, సమీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. శ్రీదేవి, పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ.. ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని, ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందివ్వడం జరుగుతుందని అన్నారు. "పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల (%జుఖుతీఅవం%) మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడమైనదన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ.. రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడినదన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం



సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా రంగాలకు సంబంధించిన సేవలలో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబంధించి త్వరితగతిన న్యాయ పరిష్కారం పొంద వచ్చన్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మనెంట్ లోక్ అదాలత్ యొక్క నినాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాలపై వచ్చే ఫిర్యాదులకు.. సంబందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి ? జాతీయ లోక్ అదాలత్ కు పర్మినెంట్ లోక్ అదాలత్ కు గలా వ్యత్యాసం తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ ఆధాలత్ లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అయితే.. లోక్ ఆధాలతో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్ లో పరిష్కరించుకోవచ్చన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించ వచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698 లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియజేశారు.

**పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా.. పరిష్కారం కాదగిన ప్రజా ప్రయోజిత సేవల వివరాలు..**



1. రవాణా సేవలు: రోడ్డు, రైల్వే మరియు విమాన సేవలకు సంబంధించి ప్రయాణీకులు తరలింపు, సరుకుల రవాణా సేవలు.. 2. పోస్టల్, టెలిగ్రామ్ మరియు టెలిఫోన్ సేవలు. 3. పవరు, విద్యుత్ (ఎలక్ట్రిసిటీ) మరియు నీటి సరఫరా సేవలు. 4. మునిసిపాలిటి, గ్రామ పంచాయతీల సేవలకు సంబంధించి.. మురుగునీటి కాల్వల నిర్వహణ, ప్రజా సౌకర్యముల ఏర్పాటు లాంటి సేవలు. 5. ప్రజా ఆరోగ్యం మరియు వైద్య చికిత్సా కేంద్రములకు సంబంధించి.. ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ సేవలు. 6. భీమా రంగానికి సంబంధించి... జీవిత భీమా మరియు సాధారణ భీమాలు ప్రభుత్వ మరియు ప్రవేట్ రంగాలలో జీవిత భీమా, వాహన భీమా, పంటల భీమా, గృహ భీమా మొదలుగు సేవలు 7. బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు. 8. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు. 9. విద్య, విద్యాసంస్థలకు సంబంధించి.. ప్రభుత్వ మరియు ప్రవేట్ విద్యా సంస్థల సేవలు. 10. స్థిరాస్తి వ్యాపారము (రియల్ ఎస్టేట్): ప్లాట్స్, గృహ నిర్మాణ సేవలు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్స్ ఎం. వి. సుబ్బా రెడ్డి, ఎం. ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక అమీర్ పీర్ దర్గా

అమీర్ పీర్ దర్గా ఉర్సు జిల్లా పండుగ - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష

**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** అమీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష అన్నారు. శనివారం స్థానిక నకాష్ ప్రాంతంలోని అమీర్ పీర్ దర్గా లో ఉర్సు మహో త్సవాల సూచికంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష చేతుల మీదుగా బెలూన్ ఎగురవేత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజద్ భాష తొలుత బెలూన్ ఎగురవేసి అమీర్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాల పై మాట్లాడుతూ అమీన్ పీర్ దర్గా ఉరుసును జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించడం జరుగు తోందని, జిల్లా పండుగ అని అన్నారు. ఈ ఉర్సు మహోత్స వాలకు ఈ రాష్ట్ర ప్రజలే కాకుండా కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల ప్రజలే ఇతర ప్రాంతాల నుండి కూడా వేలాది మంది భక్తులు ఈ ఉసు మహోత్సవాలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రా ంగం కూడా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రభుత్వ పరంగా కూడా జిల్లా కలెక్టర్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ ఉత్స వాలకు వచ్చే ప్రతి భక్తుని కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఉర్సు మహోత్స వాలకు సంబంధించి ఒక బృందాన్ని ఉర్సు మహోత్సవాలు విజయవంతం కావడానికి నియమించడం జరిగిం దని జరిగిందని అన్నారు. ఆ బృందం ఉసుమో త్సవాలు విజయవంతం కావడానికి సాయి శక్తుల పనిచేయడం జరుగు తుందని అన్నారు. ఇందులో భాగంగానే రేపటి నుండి గంధ మహోత్సవం ప్రారంభం కావడం జరుగుతుందని, అందుకు శుభసూచికంగా బెలూన్ ను ఎగరవేయడం జరిగిందని అన్నారు. అలాగే ఎల్లుండి నుండి ఉరుసు మహోత్సవం నిర్వహిం చడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తరఫు నుండి ఒక చాదర్ ను కూడా సమర్పించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో తనతోపాటు జిల్లా కలెక్టర్, జిల్లా ప్రతినిధులు కూడా పాలుపంచుకోవడం జరుగుతుందని అన్నారు.



ఉర్సు మహోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి భయ ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు ఉరుసు మహోత్సవాలకు విరివిగా పాల్గొనేందుకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటు చేయడం జరిగిం దని అన్నారు. ప్రతి ఒక్కరూ గం దోత్సవానికి, ఉరుసు, తహలీమ్, దర్గా గురువుల వారి మెరవని కూడా ఉం టుందని ఈ కార్యక్రమాలకు జిల్లా నలుమూలల నుండి ప్రజలందరూ కూడా పాల్గొని ఈ ఉసు మహోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ దర్గా 450 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన దర్గా అని, ఈ దర్గా పై భక్తులకు ఎంతో నమ్మకం, విశ్వాసం లతో వారు కోరుకున్న కోరికలు నెరవేరుతాయి అని నమ్మకంతో విశ్వాసంతో దర్గాకు రావడం జరుగుతుందని అన్నారు. అందుకు అనుగుణంగానే ఈ జిల్లా, ఈ రాష్ట్ర ప్రజలే కాకుండా ఉత్తర భారతదేశం నుండి కూడా ఈ ఉర్సు మహోత్సవాలకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తో పాటు నాయకులు అఫ్జల్ ఖాన్, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, అక్బర్, ఇతర నాయకులు జఫ్రుల్లా, కరముల, జైద్, దర్గా మేనేజర్ మహమ్మద్ ఖాన్, సహదారుడు కుతుబద్దీన్, ముజావార్ అమీర్ బాషా, మాట పెద్దలు, దర్గా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మేకల ఆంజనేయులు



డిఎల్‌బి ఓఏవోకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మండలం గూడెం చెరువు గ్రామం రాజీవ్ నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిఎల్పిఓ కార్యాలయ ఏవోకి వినతి పత్రం అందజేశారుజమ్మలమండలం గూడెంచెరువు గ్రామం రాజీవ్ నగర్లో త్రాగునీరు,రోడ్లు,విద్యుత్ మరియు పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిజెపి ఆధ్వర్యంలో డీఎల్పీఓ కార్యాలయ ఏవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గత నెలలో జరిగిన జేకెసి కార్యక్రమంలో కలెక్టర్ కి రాజీవ్ నగర్ వార్డ్ మెంబర్ శ్రీమతి మంచాల సునీత ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించిన ఇంతవరకు ఎటువంటి సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత పెరిగాయని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిషోర్ కందుల, నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య స్మశానంలో కట్టదాలను అడ్డు కున్న స్థానికులు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**

అన్నమయ్య జిల్లా రాజంపేట హరిచంద్ర నగర్ లోని ఆర్యవైశ్య స్మశాన వాటికలో నిర్మి స్తున్నఅక్రమ కట్టడాలను అడ్డుకున్న స్థానికులు మానవతా స్వచ్ఛంద సంస్థ పేరిట నిర్మిస్తున్న నిర్మాణా లను రాత్రికి రాత్రే కట్టడం పై ఆగ్రహం. చేశారు స్మశానం కబ్జా చేస్తున్నారని స్థానికుల ఆరోపణ నిర్మాణం లో ఉన్న గోడను ధ్వంసం చేసిన స్థానికులు.. ఈ విషయం మీద రాజంపేట మునిసిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి కి ఫిర్యాదు. చేయగా తానేకట్టుకో మన్నానని, అభ్యంతరం వచ్చింది కనుక వారికి మీరే వేరే ప్రాంతంలో స్థలం చూపాలని కమిషనర్ వెల్లడి.. తాము వారికి స్థలం చూపడం ఏంటని స్థానిక ప్రజలు. అంటున్నారు.

# శైవ క్షేత్రాలకు కార్తిక శోభ

– రేపు కార్తీక పౌర్ణమి సోమవారం – శివపార్వతులను దర్శించుకున్న భక్తులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం రావడంతో శైవ క్షేత్రాలకు కార్తీకశోభసంతరించుకో నుంది. ఈ క్రమంలో కార్తీక రెండవ సోమవారం, కార్తిక పౌర్ణమి అవడంతో సోమవారం శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి. ఎప్పుడెప్పుడా అని భక్తులు కూడా ఎదురుచూస్తున్న సమయంలో కార్తీక మాసం రానేవచ్చింది. తెలుగునెలల్లో శ్రావణం మాసం తర్వాతకార్తీక మాసం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. కారీక మాసం ముగిసే వరకు చాలామంది భక్తులు మాంసాహారాలు ముట్టరు. ప్రతిరోజు సూర్యోదయానికి ముందే చన్నీటి స్నానాలు ఆచరించి శివాలయాలకు వెళ్లి ప్రమిదలు వెలిగించి ప్రదక్షిణలు చేయడం భక్తులకు పరిపాటి. సామాన్య భక్తులకు తోడు అయ్యప్ప, శివమాల దారణచేసిన భక్తులు కూడా ఉండడంతో శివాలయాలు కిక్కిరిస్తాయి. కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు పాటు శివుడికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇక కార్తీక పౌర్ణమి రోజున శివాలయాలు జ్యోతులతో దేదీప్యమానంగా ప్రకాశిస్తాయి. అజ్ఞానం అనే చీకటిని తొలగించిఆధ్యాత్మిక జ్యోతి ప్రజ్వలన గావించాలని కార్తీకదీపం ముఖ్య ఉద్దేశంగా పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మండల పరిధిలోని అన్ని శివాలయాలలో భక్తులు శివపార్వతులను దర్శనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన దువ్వూరు సమీపంలోని పాత దువ్వూరులో వెలసిన శ్రీ భీమలింగేశ్వర స్వామి, పొద్దుటూరు రోడ్డులోని గోపులాపురం క్రాస్ రోడ్డు సమీపంలోని వెలసి ఉన్న శివాలయం నందు, నీలాపురం గ్రామ సమీపంలో వెలసి ఉన్న కొండ్రఈశ్వరుడు, పుల్లారెడ్డిపేట , చింతకుంట, గడిపాడు, గొల్లపల్లె, ఇడమడక,కానగూడూరు తదితర గ్రామాలలో వెలసి ఉన్న శివాలయాలలో భక్తులు శివపార్వతులకు పూజలు నిర్వహిస్తారు. కొన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. కార్తీక మాసంలో రేపు పౌర్ణమి ప్రత్యేకతను చాటుతుంది. పౌర్ణమి రోజున శివాలయాలలో లక్షదీపారాధన చేస్తారు. పౌర్ణమి రోజున దీపాలు వెలిగించేందుకు మహిళలు పోటీ పడతారు. వేకువజామునకు ముందే శివాలయం వద్ద దీపాలు వెలిగించేందుకు మహిళలు బారులు తీరి ఉంటారు. అదే రోజున శివాలయాలు శోభాయమానంగా దేదీప్యమానంగా ప్రకాశిస్తాయి. అజ్ఞానమనే చీకటి



తొలగిపోయి ఆధ్యాత్మిక జ్యోతి ప్రజ్వలన కావాలనికార్తీకదీపం ముఖ్య ఉద్దేశంగా కార్తీకపురాణం చెబుతోంది. దీంతో కార్తీక మాస ఉత్సవాలు పూర్తయినట్లుగా భక్తులు భావిస్తారు. ఏడాది పొడవునా కష్టాలను తొలగించి ఆపదల నుంచి గటెక్కించాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, కరోనా వంటి విపత్కర పరిస్థితులు దరిదాపుకు రాకుండా చూడాలని శివయ్యను భక్తులు వేడుకుంటారు. ఆ దిశగా మంచి జరగాలని ఆశిద్దాం ఆకాంక్షిద్దాం.



కాశినాయన మేజర్ న్యూస్ : కాశి నాయన మండల దేవసాని సత్యనారాయణ రెడ్డి జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ .సురేష్ బాబు లివెళ్లి పరామర్శించడం జరిగినది. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని మానవత్వం చాటుకున్నారూ కాకుండా తగినటువంటి మెరుగైనవైద్య సదుపాయాలు కల్పించాలని వైద్య సిబ్బందిని తెలియజేయడం జరిగింది



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు లోని సగిలేరు ఒడ్డున ఉన్న పరిశుద్ధ.పేతురు పరిశుద్ధ.పౌలు చర్చి 136 వ వార్షికోత్సవం (తిరునాళ్ళు) డిసెంబర్ 2, 3వ తేదీలలో జరగనున్నది. దీనికి సంబంధించి చర్చి పోస్టర్, ఆహ్వానం పత్రికలను గురువులు విడుదల చేశారు.చర్చి తిరునాళ్ళ కు అందరూ వచ్చి దేవుని ఆశీర్వాదాలు పొందా లన్నారు.కార్యక్రమంలో రెవరెండ్.సంజయ్ మధు,రెవరెండ్.ఆశిష్ గాబ్రియేల్ ,బేబీ సరోజ,రవి క్రిస్తుదారి,రత్న సుభాషిణి, దయామూర్తి, సాల్మన్,డేవిడ్, యెషయా,రాజు,ప్రసన్న,సునిల్, ప్రవీణ్ (చిన్ను),అభిషేక్,రాహుల్ కమిటీ సభ్యులు,యూత్ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొజ్జా రోశన్న



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని హృదయ పేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు సగిలి డేవిడ్ మనమరాలైన సగిలి దాయిని పుట్టినరోజు సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జా రోశన్న కుటుంబ సపరివార సమేతంగా వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దాయనిని దీవించారు. అనంతరం వారు దివంగత నేత స గిలి డేవిడ్ గురించి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ లో టికెట్ రాకముందు నాకోసం అహర్నిశలు కృషి చేసి అనేక మండలాల నాయకులతో మాట్లాడిన వ్యక్తి అని అన్నారు. అలాగే డేవిడ్ కుటుంబ సభ్యులు బాధలో ఉండగా వారిని మీ కుటుంబానికి అండగా మేముంటామని భరోసా పలికారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో, బొజ్జ రోశన్న సతీమణి అయిన అరుణమ్మ, నాని, చిన్న, గోపన్న, బాలుడు, మామ, ఆర్డబ్ల్యూఎస్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్, తోట్లపల్లి ప్రసాద్ రావు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, శ్రీ ఎస్. భజన పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు , బాలరాజు, బాబు, పుష్పరాజ్, ఆనందరావు, బాలుడు, పాల్గొన్నారు.

# కనకదుర్గ గుడి చైర్మన్‌పై హత్య యత్నంపిరికిపంద చర్య...

రాష్ట్ర సగర జె. ఏ.సి చైర్మన్ మాదాసు మురళీ



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** అత్యంత వెనకబడిన బీసీ కులమైన సగర కులానికి చెందిన విజయవాడ కనకదుర్గ గుడి ఛైర్మెన్ అయినటువంటి శ్రీ కర్నాటి రాంబాబు పై జరిగిన హత్యయత్నం పిరికిపంద చర్య అని సగర సంఘము రాష్ట్ర జె.ఏ.సి స్టిరింగ్ కమిటీ చైర్మన్ మాదాసు మురళి పేర్కొన్నారు. తీవ్రంగా ఖండించారు. దుర్గ గుడి చైర్మన్ ను ఆయన విజయవాడలోని ఆయన నివాసంలో పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుఇది పూర్తిగా హేయమైన అనాగరిక చర్య దుర్గ గుడిని అభివృద్ధి పరచాలనే సదుద్యేశముతో పారదర్శకంగా పనిచేస్తున్నవ్యక్తిపై ఓర్వలేక ఇలాంటి నీచమైన పనికి పాల్పడడం ఒక పిరికిపంద చర్య అన్నారు. సగర కులస్థులు రాజకీయం గా ఎదగడం చూసి ఓర్వలేక ఇటువంటి పనులకు పాల్పడుతువారన్నారు. దోషులెవరైనా వారిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి వెంటనే స్పందించి దాడి చేసిన వ్యక్తులను వారి వెనకాల ఎవరున్నా కఠినంగా శిక్షించాలని మాదసు మురళీ డిమాండ్ చేశారు.అదేవిధంగా కర్నాటి రాంబాబుకి తక్షణమే భద్రత పెంచాలని డిమాండ్ చేశారు.

# వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**గాలివీడు, మేజర్‌న్యూస్:** గాలివీడు మండలం ప్యారంపల్లె గ్రామం మాజీ వి ఆర్ ఓ ఆవుల శంకర్ రెడ్డి మనుమరాలి శనివారం జరిగింది వివాహ వేడుకలలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి లు కుటుంబ సమేతంగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.గుండ్లచెరువుకు చెందిన వైఎస్ఆర్ సిపి కాపు నాయకుడు మీసాల హరినాథ కుమార్తె లక్ష్మీ ప్రసన్న, తిరుమల కుమార్ లకు వివాహ శుభాకాంక్షలు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుఎస్.కె. ఖాదర్ మోహీద్దీన్ తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

